




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 27TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 237 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 27 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 237 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

### హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్

హైదరాబాద్,నవంబర్25 చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో

➤ 2వ పేజిలో..

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్


- వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
- అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్



హైదరాబాద్,నవంబర్ 26: (అక్షరం న్యూస్)

తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజే శారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుం దన్నారు. ఇది భారతదేశంలో రాజూ్రా ఇంజిన్ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=ూ)సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్,

➤ మిగతా 2వ పేజిలో..



## నేనూ కాలుష్య బాధితుడినే

### ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన

న్యూఢిల్లీ,నవంబర్ 26: (అక్షరం న్యూస్)

దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్ కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే దిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా

➤ మిగతా 2వ పేజిలో..

## మొరాయించిన గూగుల్ మీట్..

### దేశవ్యాప్తంగా నిలిచిపోయిన సేవలు




న్యూఢిల్లీ,నవంబర్26(అక్షరం న్యూస్)

ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. లాగిన్ సమస్యలతో పాటు, చాలామందికి "502 ఎర్రర్" అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారత్‌లోని వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు

➤ మిగతా 2వ పేజిలో..

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

### హాజరైన మంత్రులు, ప్రముఖులు

హైదరాబాద్,నవంబర్26 (అక్షరం న్యూస్)

తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేష న్ ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు. మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై

➤ మిగతా 2వ పేజిలో..

## ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడి అరెస్ట్

### షోయెబ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు

న్యూఢిల్లీ,నవంబర్26 (అక్షరం న్యూస్) నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసులో ఎన్ఐఏ మరో నిందితుడిని అరెస్టు చేసింది. దర్యాప్తు సంస్థ తెలిపిన ప్రకారం, ఈ నిందితుడు కారు పేలుడుకు ముందు ప్రధాన నిందితుడు, ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీకి సహకరించాడు. అతనికి ఆశ్రయం కల్పించడంతో పాటు అవసరమైన సహాయం అందించాడని అభియోగాలు ఉన్నాయి. ఢిల్లీలో కారు పేలుడు ఘటనలో తాజాగా అరెస్టు అయిన నిందితుడి పేరు షోయెబ్. అతడు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామానికి చెందినవాడు. రెండు వారాల కింద ఢిల్లీలో జరిగిన పేలుడు

➤ మిగతా 2వ పేజిలో..

## అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం


- చైనా మాటలు ఎన్నటికీ లెక్కచేయం
- అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించింది
- చైనా రెచ్చగొట్టే ప్రకటన మానుకోవాలి
- చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలి
- భవిష్యత్తులో దీనికి పరిణామాలు తప్పవు
- విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్26 దాదాపు 5 ఏళ్ల తరువాత భారత్, చైనా మధ్య సంబంధాలు కుదట పడుతున్నాయని భావిస్తున్న తరుణంలో మరో వివాదం మొదలైంది. అరుణాచల్ ప్రదేశ్ గురించి చైనా చేసిన రెచ్చగొట్టే ప్రకటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చైనాకు సమాధానమిస్తూ.. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని, విడదీయరాని భాగమని అన్నారు. చైనా చేసే ఏ ప్రకటన కూడా ఈ వాస్తవాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

## వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

- పశ్చిమ వాయువ్య దిశగా పయనం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన



హైదరాబాద్,నవంబర్26(అక్షరం న్యూస్)

తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ%-%వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే

➤ మిగతా 2వ పేజిలో..

## కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్



న్యూఢిల్లీ,నవంబర్26 (అక్షరం న్యూస్) దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత

➤ మిగతా 2వ పేజిలో..

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

➢ మొదటి పేజీ తరువాయి

అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక%-%నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 %-% డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయంది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలంది.

# కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

➢ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం.ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (%=జ్యూవీ%) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## మొరాయించిన గూగుల్ మీట్..

➢ మొదటి పేజీ తరువాయి

గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

➢ మొదటి పేజీ తరువాయి

రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు.30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# నేనూ కాలుష్య బాధితుడినే

➢ మొదటి పేజీ తరువాయి

కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని దిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50శాతం మందికి 'వర్క్ ఫ్రం హోం' నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

➢ మొదటి పేజీ తరువాయి

విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు. దక్షిణా దిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్- బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేం దుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

➢ మొదటి పేజీ తరువాయి

మార్చలేదని స్పష్టం చేశారు.అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన ఒక భారత పౌరుడిని ఏకపక్షంగా నిర్బంధించినందుకు సంబంధించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనలు చూశాం. ఆమెకు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ ఉంది. షాంఘై అంతర్జాతీయ విమానాశ్రయం నుండి జపాన్‌కు తన తదుపరి ప్రయాణం చేయాల్సి ఉంది. నిర్బంధం సమస్యను చైనాతో గట్టిగా లేవనెత్తాం. అంతర్జాతీయ విమాన ప్రయాణాన్ని నియంత్రించే అనేక నిబంధనలను ఉల్లంఘించిన వారి చర్యపై చైనా అధికారులు ఇంకా మాకు క్లారిటీ ఇవ్వలేదు" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.చైనా అధికారుల చర్యలు తమ దేశ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అన్ని దేశాల పౌరులకు 24 గంటల వరకు వీసా రహిత ప్రయాణానికి అనుమతిస్తుంది. బ్రిటన్‌లో నివసిస్తున్న భారత పౌరురాలు పేమా వాంగ్‌జోమ్ థోంగ్‌డోక్ నవంబర్ 21న లండన్ నుండి జపాన్‌కు వెళుతున్నారు. ఆమె మూడు గంటల పాటు నిర్ణయించిన స్టాప్ ఒక పీడకలగా మారింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమె పాస్‌పోర్ట్‌ను అరుణాచల్ ప్రదేశ్ ఆమె జన్మస్థలం అని రాసి ఉండటం వల్ల చట్టవిరుద్ధమని ప్రకటించారని పేర్కొన్నారు.థోంగ్‌డోక్‌తో జరిగిన సంఘటన గురించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడారు. ఆమెపై ఎలాంటి నిర్బంధ చర్యలు, నిర్బంధం లేదా వేధింపులు జరగలేదని పేర్కొన్నారు. చైనా సరిహద్దు తనిఖీ అధికారులు చట్టాలు, నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలను పూర్తి చేశారు. సంబంధిత వ్యక్తి యొక్క చట్టపరమైన హక్కులు, ప్రయోజనాలను పూర్తిగా రక్షించారని తెలుసుకున్నాం" అన్నారు. థోంగ్‌డోక్‌తో చేసిన ప్రవర్తనపై భారతదేశం (అధికారిక దౌత్య నిరసన)పై చైనా మరోసారి రెచ్చగొట్టే ప్రకటన చేసింది. మావో నింగ్ అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా వాదనలను కూడా ప్రస్తావించారు. చైనా వారు జాంగ్‌నాన్ లేదా దక్షిణ టిబెట్ అని ఆ ప్రాంతాన్ని పిలుస్తామని చెప్పారు. "జాంగ్‌నాన్ చైనాలో భాగం. భారతదేశం ద్వారా చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా ఎప్పుడూ గుర్తించలేదు" మరోసారి చైనా కయ్యానికి కాలు దువ్వుతోంది. అయితే చైనా తీరును భారత ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలని, భవిష్యత్తులో దీనికి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

➢ మొదటి పేజీ తరువాయి

పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్వీట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గంను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నవీన్ యాదవ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే నవీన్ యాదవ్ ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దల ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.

# ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడి అరెస్ట్

➢ మొదటి పేజీ తరువాయి

ఘటనకు ముందు వరకు నిదింతుడు షోయెబ్ ఉగ్రవాది ఉమర్‌కు తన ఇంట్లో ఆశ్రయం ఇచ్చాడు. దాంతో పాటు ఉమర్‌కు కావాల్సిన అన్ని సమకూర్చినట్లు ఎన్ఐఏ ప్రాథమిక దర్యాప్తు తేలింది. ఈ అభియోగాలతోనే నిందితుడు షోయెబ్‌ను బుధవారం నాడు ఎన్ఐఏ అరెస్ట్ చేసింది.ఉగ్రవాది ఉమర్ నబీకి ఆశ్రయం ఇవ్వడమే కాకుండా, అతనికి షోయెబ్ అన్ని రకాల లాజిస్టిక్ సపోర్ట్ కూడా అందించాడని తెలిపింది. ఇందులో వసతి, సామాగ్రి, ఇతర రకాల సహాయం ఉన్నాయి. ఈ కేసులో షోయెబ్ ఏడవ నిందితుడిగా ఉన్నాడు. ఇంతకుముందు ఉమర్ కు సంబంధించిన మరో ఆరుగురు సహచరులను అరెస్టు చేసింది.ఈ చర్య కేసు నంబర్ కింద జరిగింది. ఢిల్లీలో ఉమర్ ఆత్మాహుతి దాడికి సంబంధించిన ఆధారాలపై దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ పనిచేస్తోంది. అనేక రాష్ట్రాల్లోని స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహిస్తోంది. ఈ దాడిలో పాల్గొన్న ఇతర వ్యక్తులను గుర్తించి, అరెస్ట్ చేస్తున్నారు. ఈ ఉగ్రదాడి వెనుక ఉన్న పూర్తి కుట్రను ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. త్వరలోనే మిగతా నిందితులను, దాడికి ప్లాన్ చేసిన మాస్టర్ మైండ్.. దాడికి కారణాలు దర్యాప్తులో తేలతాయన్నారు.

## మరోసారి తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,నవంబర్26 గోల్డ్ లవర్స్ గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఎందుకంటే.. గత రెండు, మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. పసిడి పరుగులు కాస్త తగ్గించినట్టుగా కనిపిస్తుంది. ఏడాది ఆరంభం నుండి ప్రజల్ని బెంబేలెత్తిస్తూ పరిగెత్తిన పసిడి ఇప్పుడు మెల్లిగా దిగివస్తున్నట్టుగా కనిపిస్తుంది. గత మూడు రోజులుగా బంగారం ధర తగ్గుతూ వచ్చింది. నవంబర్ 24 సోమవారం 24క్యారెట్ల బంగారం 10గ్రాములు రూ. 1,25,130 ఉండగా, అది స్వల్పంగా తగ్గింది. ఈ రోజుకు 1,25,120కి తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,660 పలుకుతోంది. అదే 22 క్యారెట్ల ధర రూ.1,15,190 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,70,900 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14690 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,270, 22 క్యారెట్ల ధర రూ.1,14,840 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. కేరళలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. ఇకపోతే, ఇక్కడ పేర్కొన్న బంగారం ధరలు ఉదయం 8 గంటలలోపు అందిన సమాచారం మేరకు మాత్రమే. ధరలు ప్రతి క్షణం మారవచ్చు. అందువల్ల బంగారం కొనుగోలుదారులు ఇచ్చిన సమయంలో ప్రత్యక్ష ధరలను ట్రాక్ చేయాలి. ఇక్కడ పేర్కొన్న ధరలు నిన్నటి ముగింపు ధరలు అయితే, నేటి ధర తగ్గుదలతో లేదా పెరుగుదలతో ప్రారంభమవుతుంది.

## చేతేశ్వర్ పుజారా కుటుంబంలో తీవ్ర విషాదం

న్యూఢిల్లీ,నవంబర్26 భారత మాజీ క్రికెటర్ చతేశ్వర్ పుజారా బావమరిది జీత్ రసిక్‌భాయ్ పబారి బుధవారం తన రాజ్‌కోట్ నివాసంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లోని వేలాడుతూ కనిపించిన జిత్‌ను చూసిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని స్థానిక హాస్పిటల్‌కు తరలించినట్టు తెలుస్తోంది. కానీ అప్పటికే మరణించినట్టు వైద్యులు నిర్ధారించినట్టు సమాచారం. ఇక విషయం తెలుసుకున్న మాలవీయనగర్ పోలీసు బృందం వెంటనే ఘటనా స్థలానికి చేరకుంది. అతని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే గత కొన్ని రోజులుగా జీత్ డిప్రెషన్‌లో ఉన్నాడని పోలీసులు తెలుసుకున్నారు. ఇందుకు కారణంగా సరిగ్గా ఎడాది క్రితం అతనిపై ఒక అత్యాచారం కేసు నమోదు కావడమే కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ప్రకారం.. నవంబర్ 26, 2024న, జీత్ మాజీ కాబోయే భార్య మాల్వియా నగర్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై అత్యాచారం కేసు పెట్టింది. వివాహం పేరుతో జీత్ బలవంతంగా తనతో శారీరక సంబంధాలు పెట్టుకున్నాడని ఫిర్యాదులో ఆరోపించింది. ఈ కారణంగానే తను గత కొన్ని రోజులుగా డిప్రెషన్లో ఉన్నారని.. సరిగ్గా ఈ కేసు నమోదైన తేదీలే అతన్ని ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఆత్మహత్య వెనుక ఉన్న ఖచ్చితమైన కారణం పోస్ట్ మార్టం నివేదిక, తదుపరి విచారణ తర్వాత మాత్రమే చెప్పగలమని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని.. పోలీసులు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా తన తమ్ముడి మరణంపై పుజారా భార్య, ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

# దేశీయ ఉత్పత్తులను, మేకిన్ ఇండియాను ప్రోత్సహించండి





**•దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం మన చేతుల్లోనే ఉంది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్.**

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 26/అక్షరం న్యూస్:
జమ్మికుంటలో పట్టణంలో దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని,ఉత్పత్తులకు బదులుగా
దేశీయ ఉత్పత్తులను, మేకిన్ ఇండియా ను ప్రోత్సహించినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని , స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి కౌన్సిలర్ నెంబర్ గుగ్గిళ్ళ రమేష్ అన్నారు.ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ , ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ ప్రోగ్రాం జమ్మికుంట పట్టణంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారత దేశం మేక్ ఇన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ దిశగా అడుగులు వేసిందన్నారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి, స్థానిక పరిశ్రమలకు మద్దతు అందించడానికి మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. స్వదేశీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించి , ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు కొనుగోలు చేసేలా చూడాలని కోరారు. మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తుల వాడకం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, తద్వారా భారత్ అభివృద్ధి చెంది ఇతర దేశాలపై ఆధారపడకుండా ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ ఇది కేవలం ఒక నినాదం కాదు మన దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపించే ఒక మంత్రం అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో స్వదేశీ ఓ ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. సెప్టెంబర్ 25న దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రారంభమైన ఈ స్వదేశీ ప్రచార ఉద్యమం డిసెంబర్ 25 న భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయి జయంతి వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, , ఆత్మనిర్భర భారత్ కో కన్వీనర్లు గుజ్జ శ్రీనివాస రావు, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రంగు భాస్కరాచారి, నరసింహారాజు, స్టేట్ కౌన్సిలర్ నెంబర్
పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట పట్టణ , మండల అధ్యక్షులు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు, గణేష్, రాజ్ కుమార్, విజయ్, శీలా జయ ప్రకాష్, కొండ్ల పాపయ్య , జిల్లాలోని అన్ని మండల అధ్యక్షులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 26/ అక్షరంన్యూస్:
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో బుధవారం రా జ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలువేసిఘనంగా నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా ఎంఆర్పి ఎస్ సీనియర్ నాయకుడుకంతి పద్మారా వుమాట్లాడుతూడాక్టర్ బాబాసాహెబ్ అం బేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికే ఆ దర్శమనిఅన్నారుఆయనరాసిన రాజ్యాం గం వల్లే మనబతుకుల్లో వెలుగు నిండింద ని రాజ్యాంగాన్ని రాయకపోతేమన బతుకు లు ఇలా ఉండేవికావనీ అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీమైనార్టీ ఓసీలు అందరూ కలిసి ఐకమ త్యంగాఉండిపోరాడాల్సిన అవసరం ఉంద ని పేర్కొన్నారుఅంబేద్కర్ ఒకదళిత వర్గాల కి కాకుండా ఆయన పొందుపరిచినటువం టి రాజ్యాంగంలో అన్ని కుల మతాలకు సం బంధించిన అంశాలనుచేర్చి ప్రపంచానికి తె లిసేటట్టుగా కృషి చేసిన మహానుభావుడని అన్నారుఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ వర్గాల ప్ర జలందరూ ఏకమై ఆయనచూపిన మార్గం లో నడవాలనిసూచించారు ఈ కార్యక్రమం లోకంతి పద్మారావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడుఅడవిలింగాల సామెల్ మాదిగ బిక్కనూరుసాయిలు కొ క్కొండప్రభాకర్ సాయిలుసాయిబాబా తది తరులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లా డీసీసీ నూతన అధ్యక్షులు గా ఎన్నికైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 26/అక్షరం న్యూస్:
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, మండల, పట్టణ అధ్యక్షులు. వీరమనేని పరశురామరావు, సుంకరి రమేష్, లు కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, పూదరి శివకుమార్ గౌడ్, ప్రణయ్, శ్యామ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 26/అక్షరం న్యూస్:
తెలంగాణ జానపద సకలవృత్తి కళాకారుల ఆవిర్భావ సదస్సు నవంబర్ 24వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతిలో తెలంగాణ జానపద సకలవృత్తి కళాకారుల ఆవిర్భావ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు దాట్ల నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం దాట్ల నిర్మల మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాళ్ల పెల్లి సంధ్య గౌడ్, వలస సుభాష్ చంద్రబోస్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని జానపద సకల వృత్తి కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ కళాకారులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం

ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు.

# ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం





కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 26/ అక్షరంన్యూస్:
ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవా న్ని ఘనంగా నిర్వహించారుఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇ లక్ష్మీనారా యణ అధ్యాపక బృందం విద్యార్థులతో క లిసి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలవేసిఘనంగాని వా ళులు అర్పించారుఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ముసాయిదా కమిటీ చైర్మన్ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి ప్రధాన వాస్తు శిల్పిగా పరిగణించబడతాడని అ న్నారు అదేవిధంగా రాజ్యాంగం ఒక ప్రత్యే క సామాజిక సాంస్కృతిక ఒకమత వైవి ధ్యాన్ని దృష్టిలోఉంచుకొని దేశాన్ని మార్గ నిర్దేశం చేసి పరిపాలించడానికి సమగ్రమై న రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్క ర్ గొప్పతనాన్ని వివరించారు అనంతరం కళాశాలలో అధ్యాపక బృందం విద్యార్థుల తో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారుఈ కార్య క్రమంలోకళాశాల కామర్స్ విభాగం అధిప తి టిఎస్ కేసి కోఆర్డినేటర్ శివ కుమార్ నా గనీక సైన్స్ విభాగం అధిపతి డాబుద్దె అరు ణ్ కుమార్ సీనియర్ అధ్యాపకులు అమరే శం ప్రభాకర్ రావుఎన్ఎస్ఎస్ కార్యక్రమ అ ధికారులు చంద్రకాంత్ రాణిఅధ్యాపకులు డాక్టర్ గంగారెడ్డి డాక్టర్ సిద్దురాజు
కృష్ణ ప్ర సాద్ డాక్టర్ గోదావరి శశిధర్ సంతోష్ సురే ష్ రెడ్డి సంగీత కీర్తి స్వప్న కిరణ్ కుమార్ మహమూద్ వసంత లక్ష్మి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

## సర్పంచ్ బరిలో మానే రామకృష్ణ ఉద్యమ నేత మానేకు పరిచయాలు

**•బిఆర్ఎస్ వ్యూహాత్మక అడుగులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్ :
భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణ పేరును ప్రకటించింది. తెలంగాణ ఉద్యమకారుడుగా పనిచేసిన మానే 2008 నుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. అంతేకాదు ఈ ప్రాంతంలో మానెకు గట్టి పరిచయాలు ఉన్నాయి. 2014లో భద్రాచలం ఎమ్మెల్యే స్థానానికి సైతం మానే పోటీ చేసి 12,860 ఓట్లు ఆనాడే సాధించారు. టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జిగా చాలా కాలం పాటు పనిచేశారు. భద్రాచలం నియోజకవర్గంలో ఆయనకు మంచి పేరుంది. వివాదరహితుడుగా, సౌమ్యుడుగా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణ పేరును వ్యూహాత్మకంగా తెరపైకి తెచ్చింది. భద్రాచలం నియోజకవర్గంలో సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ తన రాజనీతి చతురతను ప్రదర్శించి మానే రామకృష్ణను బరిలోకి దించారు. మానే గెలుపు ద్వారా బిఆర్ఎస్ ను బలోపేతం చేసి మన్యంలో గులాబీ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. గతంలో రెవిన్యూ శాఖలో వీఆర్వో గా పని చేసిన మానే ఆనాడు ఉద్యమ సమయంలో ఉద్యోగానికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీలో కొనసాగుతున్నారు. 2014 తర్వాత జరిగిన రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మానేకే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ అది సాధ్యం కాలేదు. తనకు ఎమ్మెల్యే టికెట్ వచ్చినా రాకపోయినా మానే ప్రజల మధ్య ఉంటూ వచ్చారు. ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాల్లో మానే చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణను భద్రాచలం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దించటంతో ఆయన గెలుపు నల్లేరుపై నడకే అని జోరుగా ప్రచారం సాగుతోంది. మానే పై స్థానికులకు ఉన్న సానుభూతి గెలిపిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా స్థానిక ఆదివాసి నేతకే బిఆర్ఎస్ మద్దతు తెలిపింది

## ఐటిడిఏలో ఘనంగా 75వ భారత రాజ్యాంగం ఆమోదించబడిన రాజ్యాంగ దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / నవంబర్ 26 /అక్షరం న్యూస్:
స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం, సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం అందించే ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగ భారత రాజ్యాంగం రూపొందించబడిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున బుధవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో 75వ భారత రాజ్యాంగం ఆమోదించబడిన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడానికి డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడు చాలా కష్టపడ్డారని, భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల, రెండు నెలల 18 రోజులు అవిశ్రాంతంగా కృషిచేసి ఈ రాజ్యాంగం రూపొందించారని అన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం యొక్క తుది ముసాయిదాను రాజ్యాంగ సభ సభ్యులకు అందజేశారని, 1949 నవంబర్ 21న ఈ రాజ్యాంగం ఆమోదించ బడిందని, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని ఆయన అన్నారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం మనకు గౌరవం ఇచ్చిందని, ఈ రాజ్యాంగం వల్లనే మన దేశం గౌరవించబడుతుందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ని అనుసరించి జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రాథమిక హక్కు అందజేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం కారణంగా ప్రజాస్వామ్యం ఉనికిలోకి వచ్చిందని, దేశంలోని ప్రతి వ్యక్తి స్వతంత్రుడయ్యాడని, సామాజిక, విద్య, రాజకీయ, మతపరమైన ఇతర రంగాల్లో పనిచేస్తున్నప్పుడు ప్రతి ఒక్కరూ రాజ్యాంగం మద్దతు తీసుకుంటున్నారని, ఈ రాజ్యాంగం వల్లనే ప్రతి వ్యక్తి జీవితంలో ముందుకు పోతున్నాడని అన్నారు. సార్వభౌమాధికారం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, గణతంత్రం, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరా భావం, ఐక్యత మరియు సమగ్రత కేవలం చట్టపరమైన నిబంధనలు మాత్రమే కాదని, అవి భారత సమాజ అభివృద్ధికి దిశను చూపుతాయని అన్నారు.

# ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధిశ్రీధర్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 26/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధిశ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దిగంబర్ తె లిపారు అధ్యక్ష పదవికి సిద్ది శ్రీధర్ ముత్య పు కిరణ్ నామినేషన్లు దాఖలు చేయగా ముత్యపు కిరణ్ తన నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవడంతో సిద్ధి శ్రీధర్ ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రక టించారు మండలఆర్యవైశ్య సంఘం అధ్య క్షుడిగా ఎన్నికైన శ్రీధర్ ను వైశ్య సంఘం స భ్యులు జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకృష్ణ జిల్లా కార్యదర్శి ముత్యపుసుదర్శన్ ము ప్పిడి హరినారాయణ తదితరులు అభినం దనలు తెలిపారు

# రైతులు ఆందోళన చెందవద్దు

• సొసైటీ కార్యదర్శి: విశ్వనాథం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 26/ అక్షరంన్యూస్:

వరిధాన్యాన్నికొనుగోలు కేం ద్రాలకు తరలించే రైతులు ఆందోళన చెంద వద్దనిసొసైటీకార్యదర్శివిశ్వనాథం రైతుల కు సూచించారు బుధవారం ఆయన ఎల్లా రెడ్డి సొసైటీ పరిధిలోని బిక్కనూరు వరి కొ నుగోలు కేంద్రాన్ని సందర్శించారు లారీ కాం ట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల సకాలంలో లారీలు కొ నుగోలు కేంద్రాలకు రాకపోవడంతో రెండు రోజులుగా ధాన్యంబస్తాలుకొనుగోలు కేంద్రా లలోనే పేరుకుపోయాయనిరైతులుఆయన దృష్టికి తీసుకెళ్లారు వెంటనే ఆయన సం బంధిత అధికారులు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ తో చరవానిలో మాట్లాడిరైతులకు ఇబ్బం దులు లేకుండా సకాలంలో లారీలను పంపే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు అనం తరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఆం దోళన చెందవద్దని రైతులకు ఇబ్బంది కలగ కుండా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మి ల్లులకు తరలించే ప్రయత్నం చేస్తానని హా మీఇచ్చారుఅలాగే తేమ శాతం17కు మిం చకుండా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైతుల నుండి సేకరించి కొనుగోలు కేంద్రాలకు తర లించాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకుల కు సూచించారు అనంతరం లక్ష్మాపూర్ గ్రా మంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్షిక మిత్ర లోన్ల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలోఆయనతోపాటుఫీల్డ్ ఆ ఫీసర్ శ్రీనివాస్ సొసైటీసిబ్బందిమల్లేష్ తది తరులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రామగుండం బి థర్మల్ స్టేషన్లో 800 మెగావాట్ల యూనిట్ రావడం పట్ల సంబరాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం బి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల కొత్త యూనిట్ నిర్మించడానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఎన్టిపిసిలో కాంగ్రెస్ నాయకులు బుధవారం రాత్రి బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మేడిపల్లి సెంటర్లో టపాకాయలు కాల్చి సీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్ పాషా మడిపల్లి మల్లేష్ టి పద్మ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 93 ఏళ్లలో ఇదే తొలిసారి..!

టెస్ట్ క్రికెట్లో టీమిండియా చెత్త రికార్డ్ నమోదు చేసింది. పరుగుల పరంగా ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సౌతాఫ్రికాతో బుధవారం గౌహతి వేదికగా ముగిసిన రెండో టెస్ట్లో టీమిండియా 408 పరుగుల తేడాతో చిత్తయ్యింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా టీమిండియాకు ఇదే అతిపెద్ద ఘోర పరాజయం. 549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్నైట్ స్కోర్తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్లో 140 పరుగులకే కుప్పకూలింది. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్లతో 54) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. 2004లో నాగ్పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో భారత్ 342 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద ఘోర పరాజయంగా ఉండగా.. తాజా ఫలితం ఈ చెత్త రికార్డ్ను అధిగమించింది. సొంత గడ్డపై జరిగిన ఓ టెస్ట్ సిరీస్లో టీమిండియా బ్యాటర్లు సెంచరీ సాధించకపోవడం గత 29 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 1995-96లో న్యూజిలాండ్తో జరిగిన సిరీస్లో ఒక్క బ్యాటర్ కూడా సెంచరీ చేయలేదు.

# రఘునాథపల్లి మండలంలో “ఏడు” నామినేషన్ కేంద్రాల ఏర్పాటు

• నేటి నుంచి నామినేషన్లు షురూ.



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబరు 26:

మండలంలో మొదటి విడత జరిగే గ్రామపంచాయితి ఎన్నికల్లో పోటీచేసే సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు 7 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో గార్ల పాటి శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని 36 గ్రామపంచాయితి సర్పంచ్ ల తో పాటు 320 వార్డులకు పోటీచేసే అభ్యర్థులు ఆయా నామినేషన్ కేంద్రాలలో ఈనెల 27 నుండి 29వ తేది వరకు నామినేషన్లు దాఖలు చేయాలని ఆయన తెలిపారు.. ఆశ్వరావుపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో ఆశ్వరావుపల్లి, వెల్ది, జాపరగూడెం, వేపలగడ్డతండా, కుసుంబాయితండ గ్రామపంచాయితి సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు ఖిలాషాపూర్ జీపీ బిల్డింగ్ పక్కన లైబ్రరిలో ఖిలాషాపూర్, మంగళిబండతండా, పొట్టిగుబ్బడితండా, ఆంధ్రతండా, దాసన్నగూడెం సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డుసభ్యులు, మేకలగట్టు గ్రామపంచాయితి కార్యాలయంలో మేకలగట్టు, మండేలగూడెం, రామరాయనిబంగ్లా, జిబి తండా సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు, మాదారం గ్రామ పంచాయతి కార్యాలయంలో మాచారం, ఇబ్రహీంపూర్, పతేషాపూర్, సోమయ్యకుం టతండ, లక్ష్మీతండ సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు, రఘునాదపల్లి జీపీ కమ్యూనిటీ హాల్ లో

రఘునాథపల్లి, కుర్చపల్లి, గోవర్ధనగిరి, అయ్యవారిగూడెం, కోమల్ల సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు, నిడిగొండ గ్రామ పంచాయతి కార్యాలయంలో నిడిగొండ, భాంజీపేట, శ్రీమన్నారయణపురం, ఎల్లారెడ్డిగూడెం, పడమటిగూడెం సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు, కంచనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంచనపల్లి, గబ్బెట, కోడూరు, కన్నాయిపల్లి, రామన్నగూడెం, మల్లంపల్లి, శివాజీ నగర్ సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డుసభ్యులు ఈ నెల 27 నుండి 29వ తేది వరకు నామినేషన్లు దాఖలు చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

# గ్రామాలు సంపూర్ణ అభివృద్ధికి పంచాయతీ ఎన్నికలలో సిపిఎంను గెలిపించాలి

• సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్), నవంబరు 26: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గ్రామాలు సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి చెందడానికి పంచాయతీ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎంజిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన మండల కమి టీ సమావేశానికి పొదల నాగరాజు అధ్యక్షత వహించగా, మోకు కనకా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి సిపిఎం అంకిత భావంతో కృషి చేస్తుందని అన్నారు. పంచాయతీ ఎన్నికలలో సిపిఎం అభ్యర లను అత్యదిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కాసాని పుల్లయ్య, నామాల యాదగిరి, పొదల లవకుమార్, కడారి అంజనేయులు, నరేష్ ఎల్లేష్, నర్సింహులు, మేకల యాదగిరి, రవి, తూడి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొలానూరులో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 26(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ మాటూరి రత్నం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పీఠికను చదివారు. ఈ సందర్భంగా మాటూరి రత్నం మాట్లాడుతూ నవంబర్ 26 .1949 భారతదేశ భారత రాజ్యాంగం ఆవిష్కరించుకోవడం జరిగిందని భారత రాజ్యాంగం సర్వ సత్తా స్వామివాద లౌకిక ప్రజాస్వామ్య పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన స్వేచ్ఛ భావ ప్రకటన ఎవరి విశ్వాస నమ్మకం ఆరాధనలో స్వతంత్రాన్ని హోదాలో అవకాశాల్లోనూ సమానత్వాన్ని వ్యక్తి గౌరవాన్ని జాతి సమైక్యతను సమగ్రతను సౌభ్ర తృత్వాన్ని తేడా వివక్ష లేకుండా మనకు మనమే అందరము రాజ్యాంగం సమర్పించుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మాటూరి రత్నం మహిళ నాయకురాలు పూరేల స్వప్న సాతూరి అనిల్ మాజీ వార్డు సభ్యులు దొడ్డ శంకర్ సాతూరి రాజేశం పల్లె సుమన్ మాటూరి నరసయ్య తో పాటు సాతూ నరేష్ పాల్గొన్నారు

# డిజిటల్ నేరగాల నుండి వైద్యున్ని కాపాడిన సైబర్ సెక్యూరిటీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్ :

డిజిటల్ అరెస్టు నుంచి భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ వైద్యుదీని అతడి కుటుంబాన్ని సైబర్ సెక్యూరిటీ బ్యూరో కాపాడి సైబర్ నేరగాల నుండి విముక్తి కల్పించారు. భద్రాచలంలోని ఓ ప్రైవేటు వైద్యుడిని సైబర్ నేరగాళ్ల భారీ నుండి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కాపాడింది. ఈనెల 20వ తేదీన భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు బి సుబ్బరాజుకు సిబిఐ అధికారులుగా నటిస్తున్న నేరస్తుల నుంచి వాట్సాప్ వీడియో కాల్స్ వచ్చాయి. ముంబైలో తన ఆధార్ తో తెరిచిన బ్యాంకు ఖాతాకు సిబిఐ దర్యాప్తు చేస్తున్న 100 కి పైగా క్రిమినల్ కేసులతో సంబంధం ఉందని వారు సుబ్బరాజును బెదిరించారు. ఈ క్రమంలో వైద్యుడు కుటుంబాన్ని కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడానికి మోసగాళ్లు మీరు సిబిఐ నిఘాలో ఉన్నారని హెచ్చరిస్తూ...ఎవరికి సమాచారం ఇవ్వద్దని ఆదేశించారు. ప్రతి గంటకు వీడియో కాల్ కాంటాక్ట్ నిర్వహించమని వారిని ఒత్తిడి చేశారు. 80 ఏళ్ల వయసు పైబడిన సుబ్బరాజు భయపడడంతో అతని వద్ద నుంచి వారి బ్యాంకు ఖాతాల సమాచారాన్ని కూడా నేరగాళ్లు సేకరించారు. దీంతో వైద్యుడి కుటుంబం బయటకు రావడం మానేసి ఆసుపత్రికి హాజరు కాకపోవడంతో ఆస్పత్రి కాంపౌండర్ కు అనుమానం వచ్చి విషయం తెలుసుకొని ఈనెల 23 రాత్రి కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ డీఎస్పీ అశోక్ బాబుకు సమాచారం అందించారు. దీంతో డి.ఎస్.పి అశోక్ బాబు ఇన్స్పెక్టర్ జితేందర్ ఆ వైద్యుని నివాసానికి చేరుకుని సైబర్ మోసగాళ్ల బారి నుండి వారిని విముక్తి చేశారు.

సైబర్ నేరగాళ్ల భారి నుండి వారు సకాలంలో స్పందించి సమాచారం అందించడంతో అధికారులు భారీ ఆర్థిక నష్టం నుండి వైద్యుడు కుటుంబాన్ని కాపాడారు. అనంతరం సైబర్ క్రైమ్ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ కేసు విషయంలో చురుకుగా వ్యవహరించిన డిఎస్పి అశోక్ బాబు, ఇన్స్పెక్టర్ జితేందర్ లను టీజీసీఎస్బి డైరెక్టర్ షికా గోయల్ అభినందించారు. సైబర్ నేరగాళ్ల పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. బాధితుడు డాక్టర్ సుబ్బరాజు మాత్రం వారి మాటల్లో గాంభీరత్వాన్ని చూసి ఒకింత భయాందోళనకు గురైనట్లు తెలిపారు సైబర్ తనతో అతిచాకచక్యంగా మాట్లాడి తనను తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు


# కట్టుకున్న భర్తను కడతేర్చిన భార్య



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 26/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని 5వ వార్డు బాలాజీనగర్ తాండలో దా రుణం చోటుచేసుకుంది నిద్రిస్తున్న భర్తను దిండుతో నొక్కిభార్య హత్య చేసింది పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ న గర్ తండాలోతుకారం(36) మీనా భార్య భర్తలు నివసిస్తున్నారు వీరికి ముగ్గురు సం తానం ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడుభర్తతరచూ భార్యను అనుమాని స్తూ వేధించేవాడు గతంలో పెద్దల సమక్షం లో పలుమార్లు పంచాయతీ పెట్టి ఇరువురి ని పెద్దలు సముదాయించారుఈ క్రమంలో నే భార్యమీనాఅగ్రహానికి లోనై మంగళ వా రం రాత్రి పథకం ప్రకారం భర్తతుకారం గాఢ నిద్రలోకి జారగ దిండుతో నొక్కిభర్తనుహత మార్చిందిఅనంతరం తనకు ఏమీ తెలియ నట్టు నటిస్తూ తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతుని అన్న రత్నావత్ హ ర్జా ఇంటికి వెళ్లి అతనికి నిద్రనుండి లేపి త న భర్త తుకారం నిద్రలేవడం లేదని తెలిపిం ది ఆయన ఇంటికి వెళ్లి చూడగా తమ్ముడు తుకారం అనుమానాస్పదంగామృతి చెంది ఉన్నాడు మృతదేహాన్ని గమనించిన అన్న హర్జ ఆమెనునిలదీయడంతో తన భర్త తర చూ అనుమానిస్తూ వేధిస్తుండటంతో ఏదో విధంగా అతనిని చంపాలని భావించి నిద్ర లో ఉండగా దిండుతో నొక్కి హత్య చేసిన ట్లుఅంగీకరించిందిమృతుని అన్న వెంటనే పోలీస్ స్టేషన్ కువెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు అతని ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి సిఐరాజిరెడ్డిఎస్ఐబొజ్జమహేష్ తన సిబ్బం దితో కలిసిఘటన స్థలానికిచేరుకొని మృత దేహాన్నిపరిశీలించిఆధారాలనుసేకరించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎ ల్లారెడ్డిప్రభుత్వాసుపత్రికితరలించినిందితు రాలు మీనాను అదుపులోకి తీసుకొని ద ర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు

# చదువుల తల్లికి ఆపన్నహస్తం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్ :

పట్టణానికి చెందిన కే. మేఘన ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధించి ప్రస్తుతం హైదరాబాదులో డిగ్రీ చదువుతోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రూ.10 వేలు చెల్లించలేక ఆమె ఇంటర్కి సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకోలేకపోయింది. అవి పట్టణంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల దగ్గరే ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ మొదటి ఏడాది పరీక్షలు బుధవారం ప్రారంభమైనప్పుడు పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన ఇంటర్ మెమో, టి.సి., స్టడీ సర్టిఫికెట్లు లేని కారణంగా ఆమె పరీక్షలు మిస్సయ్యే పరిస్థితి ఏర్పడింది. దిక్కుతోచని స్థితిలో ఉన్న మేఘన తల్లి వరలక్ష్మికి సమాజ సేవకుడు కడాలి నాగరాజు అండగా నిలిచాడు. ఆయన కొంతమంది దాతలను సంప్రదించి పరిస్థితిని వివరించగా స్పందించిన విశ్రాంత ఉపాధ్యాయుడు గోర్స నాగరాజు రూ.5 వేలు, ఆలీ మోటార్స్ అధినేత మై సర్ అలీ ఖాన్ మరో రూ.5 వేలు అందించారు. ఈ మొత్తం రూ.10 వేలను సంబంధిత ప్రైవేట్ కళాశాల యాజమాన్యానికి అందజేయగా, వారు వెంటనే మేఘనకు అవసరమైన సర్టిఫికెట్లను అందించారు. వరలక్ష్మి ఆ సర్టిఫికెట్లను వెంటనే ఆన్లైన్లో కూతురికి పంపడంతో మేఘన తన డిగ్రీ పరీక్షలకు హాజరవ్వగలిగింది. తమకు అండగా నిలిచిన వారికి వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపింది.

# గోదావరిఖని ఖనిలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, బిఎస్పి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నరసయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు త ది త ం ు ల ు

పాల్గొన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్ అధ్యక్షతన, పులిమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బి.రాజయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, బొచ్చు శంకర్, శనిగరపు పోచయ్య, మహంకాళి శంకర్, దయాల్ శర్మ, ఉదయ్ కుమార్, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు మాలెం మధు, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి, మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, కో కన్వీనర్లు పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, సీనియర్ నాయకులు యాసర్ల చిరంజీవి, పుల్లూరి మహేందర్, జిల్లా నాయకులు పొన్నగంటి రాజనర్సు, దాసరి రామస్వామి, పోగుల రంగయ్య, ఇండిపెల్లి రవీంద్రకుమార్, పెగడపల్లి నారాయణ, బూడిద సమ్మయ్య, మేకల సురేష్, పానుగంటి రాజలింగం, బాదేవెంకటేశం, దొమ్మటి శేఖర్, కలువల మహేందర్, జిలకర రామస్వామి, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శ్రీకాంత్, కనుక గణేష్, మహిళా నాయకురాలు ఇరుగురాల భాగ్యలక్ష్మి, దేవ భారతి తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అందించి సమానత్వం, న్యాయం, హక్కులకు మార్గదర్శకుడయ్యారని, ఆయన ఆశయాలను అనుసరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ గారిని కలిసిన డీసీసీ అధ్యక్షుడు





మద్నూర్ /నవంబర్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

కామారెడ్డి జిల్లా డిసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఎమ్మెల్యే కాంతారావు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మాధన్ మోహన్ గారికి కలువడం జరిగింది. హైదరాబాద్ లోని అయన నివాసం లో కలిసి జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కాంతారావు తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయి పటేల్ నియోజక వర్గం అభివృద్ధి అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా ప్రజలలో తీసుకోవెల్లాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులతో పాటు యువకులకు పెద్ద పీఠ వేసి వారి భవిష్యత్తు కు పునాది వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మల్లికార్జున్ గారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు..బి బిజిల్లాలోని నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మల్లికార్జున్ గారికి సూచించారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నింపుతూ, వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తూ పార్టీకి విజయాలు అందించాలని. ఇందులో తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు తెలిపారు. ఈ భేటీలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు భుజంగారి భాస్కర్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి పటేల్ గారు కూడా పాల్గొన్నారు.

# సి ఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కాంతారావు డిసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్

మద్నూర్ /నవంబర్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జుక్కల్ శాసన సభ్యుడు కామారెడ్డి జిల్లా డిసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. నూతన ఎన్నికైన జిల్లా డిసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ సి ఎం రేవంత్ రెడ్డి కు పుష్పగుచ్చం శాలువా తో సన్మానం చేశారు. జిల్లా పదవి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి బలోపేతం కొరకు అన్ని వర్గాల వారి సహాకారం తో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలలో ప్రతి ఇంటికి తెలియజేయలని కోరారు. పార్టీలో వర్గ విభేదాలు లేకుండా కలిసి కట్టుగా ఏర్పడి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సేవాలను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు, డిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ కు తెలియజేయడం జరిగింది. రాబోయే స్థానిక



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కొరకు పూర్తి స్థాయి సహాకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 26/అక్షరం న్యూస్ :-

స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి అన్నారు. మండలంలోని కోరుకొండ పల్లి, ఉప్పరపల్లి గ్రామాలలో శాఖల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి. విజయ సారథి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఐ పార్టీ పనిచేస్తుందన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గంలో కమ్యూనిస్టులు ఉండటం వలన ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తారని అన్నారు. ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులే అని అన్నారు. ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి ప్రబోలాలకు లొంగకుండా ప్రజల కోసం పనిచేసే సిపిఐ పార్టీని ఆదరించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా సిపిఐ పార్టీ తరపున 30 మంది సర్పంచులుగా, 300 మంది వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్, మంద భాస్కర్, గుండెల కొమురయ్య, పూజారి రవి, చొప్పరి వెంకటయ్య, దాసరి యాకయ్య, శ్రీను, కరుణాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటిన మైనారిటీ గురుకుల విద్యార్థులు





కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 26/ అక్షరంన్యూస్

:జిల్లాస్థాయివైజ్ఞానిక ప్రదర్శ నలో లింగంపేటమండల కేంద్రంలోని మైనా రిటీ గురుకులపాఠ శాలవిద్యార్థులుతమ ప్ర తిభను కనబరిచి సత్తాచాటారు ఈనెల 24 25 తేదీలలో సదాశివనగర్ మండల కేంద్రం లోనిపద్మాజీవాడి ఎక్స్ రోడ్ వద్దఉన్న ట్రింం గ్ ఫీల్డ్ ఉన్నతపాఠశాలలో జిల్లాస్థాయి వై జ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు కార్యక్రమం లోభాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులువివిధ అంశాలపై తమ ప్రాజెక్టులతో పాల్గొనగాలింగంపేట మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి తమ సత్తా చాటారుబుధవారం మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి వెంకటరాములు వివరాలను వెల్లడించారు 9వ తరగతికి చెందిన విద్యార్థులు కే సందీ ప్ సయ్యద్ అయాన్ సీనియర్ విభాగంలో వేస్ట్ మేనేజ్మెంట్కేటగిరీలోప్రథమస్థానంలో నిలి చిరాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపి కయ్యారు గ్రీన్ఎనర్జీ కేటగిరీలోఎండి రెహాన్ ఎంముఖేష్ ద్వితీయస్థానంలోకైవసం చేసు కున్నారుక్విజ్ పోటీలలోసయ్యద్ అయాన్ ప్రథమ స్థానాన్ని కైవసంచేసుకున్నాడు ప్రతి భ కనబరిచిన విద్యార్థులకు ఉమ్మడి కరీం నగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ జి ల్లాలపట్టభద్రులఎంఎల్ సి అంజిరెడ్డి అభి నందించి ప్రశంసా పత్రాలతో పాటు అవార్డు లను ప్రధానంచేశారుఉత్తమప్రతిభ కనబరి చి రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశాల విద్యా ర్థులకు పాఠశాలప్రిన్సిపల్ పివెంకట్ రాము లు అధ్యాపక బృందం అభినందించారు

# కోడ్ కూసింది ముసుగు పడింది



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-26(అక్షరం న్యూస్)

పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో ఎన్నికల కోడ్(ప్రవర్తన నియమావళి) అమల్లోకి వచ్చింది. దీంతో ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండలం లోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు. పంచాయతీ ఉద్యోగుల కార్మికులతో రాజకీయ పార్టీ నాయకులు ప్రధాన చౌరస్తాలలో ఉన్న రాజకీయ పార్టీ నాయకుల ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను కార్మికులతో తొలగించారు. రాజకీయపార్టీ గద్దె లకు ముసుగు లు వేశారు. వాల్ రైటింగ్స్ తొలగిస్తున్నారు. వాటి తో పాటు నాయకులు ప్రారంభించిన శిలాఫలకాలను కాగితాలతో కప్పేశారు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఇకపై ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని, ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు తెలిపారు

# ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో

- ఎవరికి వారే!
- పార్టీ కోసం పని చేసిన వారే బరిలోకి
- నేతలకు తలనొప్పిగా మారనున్న మద్దతుదారుల ఎంపిక
- పంచాయతీ ఎన్నికల బరిలో బహుముఖ పోటీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ – 26(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ బరిలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా వివిధ పార్టీ లలో పనిచేస్తూ పోటీ చేసేందుకు ముందుకు వస్తుండడం తో ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, బీ ఆర్ ఎస్ పార్టీలకు తల నొప్పి తప్పదన్న భావన వ్యక్తం అవుతుంది పార్టీలకు అతీతంగా జరిగే ఎన్నికల అయినప్పటికీ పరోక్ష మద్దతు ఎవరికి ఉంటుందో నన్న టెన్షన్ మాత్రం ఆయా పార్టీ నేతల్లో నెలకొంది ముఖ్యంగా అధికార పార్టీ, నుండి, టిఆర్ఎస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య ఎక్కువ ఉండటంతో. తలనొప్పిగా మారనుంది.

బరిలో....కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి మాజీ ఉమ్మడి జిల్లా కోప్షన్ సర్వర్ పాషా, మాజీ జడ్పీటీసీ మట్ట వెంకటేశ్వరెడ్డి, అన్నం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ రెడ్డి, రాచమడుగు సంతోష్ రావు, దీటి నర్సింలు, మీస శంకర్, మీస సంజీవ్,మాజీ సర్పంచ్ లు ఓరుగంటి తిరుపతి, మట్ట రమణ రెడ్డి, నల్ల నర్సయ్య. కొండ శ్రీనివాస్ గౌడ్,దబ్బేడా రాజు, మనోహర్ తదితరుల పేర్లు తెరపైకి వచ్చాయి యింకా బరిలో కూడా ఉండే ఆస్కారం ఉందిఇప్పటికే పలువురు ఆశావహులు ఆయా పార్టీల పెద్దలను కలుస్తూ తానూ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని పార్టీ మద్దతు తనకు లభించే విధంగా చూడాలని కోరారు. అధిష్టాన పెద్దలు సైతం ఎవరు వచ్చినా కాదనకుండా, అందరికీ అభయమిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులపై ఉన్న ఖదర్‌ను చూసే చాలా మంది






పొలిటికల్ ఎంట్రీ ఇస్తున్నారు. రాజకీయాల్లో ఉంటే ఏదైనా సాధించవచ్చున్న నమ్మకంతో కొందరు, డబ్బు సంపాదనతో పాటు, పరపతి పెరుగుతుందని. ప్రజా సేవా కోసం మరికొందరు, బ్రష్టు పట్టి పోయిన వ్యవస్థను ఎంతో కొంత మార్చడం కోసమైనా రాజకీయ అండ అవసరమన్న ఉద్దేశంతో పలువురు సర్పంచ్ రేసులో నిలబడుతున్నారు.

# కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు పోలీస్ స్టేషన్లను సందర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్







- సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి పెట్టాలి- ఎస్పీ డా. శబరీష్

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 26/అక్షరం న్యూస్ :–మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా శబరీష్ బుధవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు పోలీస్ స్టేషన్ను సందర్శించారు. మొదట కేసముద్రం సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరల గురించి యూ.ఐ,పెండింగ్ కేసులు, మర్డర్ కేసులు, దొంగతనాలు ఇతర వివరాలు ఎస్.ఐ క్రాంతి కిరణ్ ను ఆరతీశారు. బౌగోలిక మ్యాప్ ద్వారా మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాల గురించి అడిగి శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అన్నారు.గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు తెలుసుకున్నారు.ఇనుగుర్తు సరిహద్దు చెక్ పోస్ట్ వివరాలు అడిగారు. కొత్తగా ఏర్పడిన పోలీస్ స్టేషన్ కాబట్టి ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహిస్తు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు. నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ సందర్శించి ఎన్నికల సమయంలో సమస్యలు, సమస్యాత్మక ప్రాంతాల పై దృష్టి సారించాలన్నారు. సిబ్బందితో మాట్లాడి వారికీ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వాహించాలని అన్నారు.

వారి వెంట కేసముద్రం సీఐ సత్యనారాయణ, కేసముద్రం ఎస్.ఐ క్రాంతి కిరణ్, ఇనుగుర్తి ఎస్.ఐ కరుణాకర్, నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.




## భూపాలపల్లిమున్సిపల్ కమిషనర్‌గా కొయ్యడ ఉదయ్ కుమార్

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 26:

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు కొయ్యడ లక్ష్మీ ప్రభాకర్ ల పెద్ద కుమారుడు కొయ్యడ ఉదయ్ కుమార్ గ్రూప్ వన్ ఫలితాలలో గ్రేడు 2 సాధించి ఫిర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ట్రైనింగ్ పూర్తి చేసుకొని బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.



## తాళ్ల పూస పల్లి గ్రామంలో పిఎ సి ఎస్ కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి

- పెండింగ్ లో ఉన్న బోనస్ను రైతులకు వెంటనే చెల్లించాలి
- జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 26/అక్షరం న్యూస్ :–

కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలోని పిఎ సి ఎస్ కే సముద్రం కొనుగోలు కేంద్రాన్ని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు సందర్శించిన అనంతరం మాట్లాడుతూ కేసముద్రం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల రైతులు ధాన్యాన్ని తెచ్చి 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. మొన్నటి మొన్న ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగం ఎప్పుడు వర్షాలు పడతాయో అని ఆందోళన చెందుతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే పిఎసిఎస్ కేసముద్రం వారు తాళ్లపూస పెల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, పెండింగ్లో ఉన్న బోనోస్ను రైతులకు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతులు కాలేరు గోపయ్య గొట్టిపర్తి వెంకన్న పూసపాటి రాములు. రాజేష్ పాల్గొన్నారు.

## ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని నీరు వృధా పోకుండా మరమ్మతులు చేపట్టాలి



పృధ్వీరాజ్‌జిఓదెల/ పెద్దపల్లి నవంబర్ 26

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గుంపుల చెంబునిపల్లె గ్రామాల మధ్య మానేటి వాగుపై 24 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాం ఇటీవల ఇసుక మాఫియా కూల్చివేసిందని తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈ సందర్భంగా మంగళవారం ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి. పృధ్వీరాజ్ మీడియాతో మాట్లాడుతూ గుంపుల మానేరు వద్ద చెక్ డ్యామ్ ను గుర్తు తెలియని దుండగులు విధ్వంసం చేసిన విషయం మనందరికీ తెలిసిందే. కాకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే చింతకుంట్ల విజయ రమణారావు వ్యవహరిస్తున్న తీరు ఎటు అర్థం కావడం లేదు. ఓవైపు ప్రస్తుత శాసనసభ్యులు మరోవైపు మాజీ శాసనసభ్యులు ఇద్దరు కలిసి సందర్శించడం వెళ్లిపోవడం తప్ప ఒరిగిందేమీ లేదని సందర్శన్లు కాదు కావాల్సింది రైతులకు ప్రజలకు న్యాయం. గుంపుల మానేరు పరివాహక ప్రాంత రైతులు వృధాగా నీళ్లు పోతుంటే చూస్తూ ఊరుకోవడం ఎంత వరకు సరి అయినటువంటి పద్ధతి కాదు. అన్నారు నాలుగు రోజులు గడిచినా కూడా ఇంతవరకు నివేదిక ఏమాత్రం ఇవ్వలేదు. అసలు ఈ చెక్ డ్యాం కూలిందా..? కూల్చివేయబడిందా..? దీన్ని వెంటనే అధికారం యంత్రాంగం స్పందించి సమాధానం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పక్షణ డిమాండ్ చేస్తున్నాము అన్నారు ప్రస్తుతం నీరు వృధా పోకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపడితే రైతులకు ఈ యాసంగి పంటకు సాగునీరు అందుతుంది అని అన్నారు అంతేగాని రాజకీయ విమర్శలకు పోయి నాయకులు తాత్పర్యం చేస్తున్నారని దీనిపై వెంటనే అధికారులు స్పందించి నీరు వృధా పోకుండా నిర్మాణం చేపట్టి చుట్టూ నాలుగు ఐదు గ్రామాల రైతులు దాదాపు మూడు నుండి నాలుగు వేల ఎకరాల పొలాలకు సాగునీరు అందించే విధంగా చూడాలని అన్నారు నాయకుల విమర్శల పర్వం చూస్తుంటే ఆచార్య వేస్తుంది రైతులు ఆసంగి పంటకు సమాయత్తమవుతున్న సమయంలో ఇలాంటిది జరగడం దురదృష్టకరమని వెంటనే దీనిపై స్పందించి నాయకులు మరమ్మతులు చేయించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు

## కొలనూరు రైల్వే స్టేషన్ లో రైళ్ల నిలుపుదల కోసం వినతిపత్రం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పెద్దపల్లి జిల్లాలోని కొలనూరు రైల్వే స్టేషన్ లో పలు రైళ్ల నిలుపుదల చేయాలనిసికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చీఫ్ ప్రిన్సిపల్ ఆపరేటింగ్ మేనేజర్ పద్మజకు, అనుమాస శ్రీనివాస్ (జీన్స్ డి యు ఆర్ సి సి సభ్యుడు), కొలనూరు మాజీ సర్పంచ్ శ్యామశంకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.కొలనూరు రైల్వే స్టేషన్‌లో కాజీపేట%–%బలార్ష ప్యాసింజర్, సికింద్రాబాద్%–%సిర్పూర్ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, నాందేడ్%–%ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపివేయాలన్న డిమాండ్‌తో ఈ వినతి పత్రం ఇచ్చారు. కొలనూరు మండల ప్రజలు తిరుపతి, సికింద్రాబాద్, వరంగల్, బలార్ష వంటి ప్రాంతాలకు చేరేందుకు పెద్దపల్లి లేదా జమ్మికుంట వరకు వెళ్లాల్సి వస్తోందని, ఈ మూడు రైళ్లు అక్కడ నిలిస్తే వేలాది ప్రయాణికులకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని వినతిలో పేర్కొన్నారు.ఈ మేరకు వెంటనే చర్యలు తీసుకొని, పై మూడు రైళ్లు కొలనూరు రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని అధికారులు స్పందించాలని ప్రతినిధులు కోరారు.

# బాధితులకు న్యాయం చేకూర్చేలా బాధ్యతగా మెలగాలి





- సైబర్ నేరాలపై నిత్యం అప్రమత్తం చేస్తూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

కొత్తగూడెం 1టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిఎస్పీ: అబ్దుల్ రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్: వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచించారు. బుధవారం 1వ పట్టణ పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ రెహమాన్ సందర్శించారు. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను డిఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎ´ రి స´ ం ా ల న ు పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సైలు రాకేష్, విజయ కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షురాలు తోట దేవీప్రసన్నను అభినందించిన మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్.ఆర్.ఆర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 26/అక్షరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవిప్రసన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఆర్ఆర్ఆర్ ఆమెను అభినందించారు. భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ భవిష్యత్తు కార్యక్రమాలపై ముఖ్యమైన సలహాలు, సూచనలు చేశారు. పార్టీ బలోపేతం, కేడర్‌కు ఉత్సాహం, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సాగాల్సిన పార్టీ చైతన్య కార్యక్రమాలపై పలు సలహాలు ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఉన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించుతాయి





- సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ప్రతి విద్యార్థి వరకు చేరాలి కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేనీ సాంబశివరావు
- విద్యార్థుల ప్రయోగాలు అద్భుతం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ : తెల్లం వెంకట రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్: వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రతి విద్యార్థి వరకు చేరాలనీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు పేర్కొన్నారు. జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు. ఈసందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో వైజ్ఞానిక పరిజ్ఞానం, తాత్విక ఆలోచనలు మరియు సృజనాత్మక పెంపొందించుతాయని ఉద్బోధించారు. ఇక్కడ జరిగే ప్రతి వైజ్ఞానిక ప్రదర్శన ప్రతి విద్యార్థి వరకు చేరిన నాడు ఈ ప్రదర్శన సఫలీకృతం ఐనట్టు , అందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విద్యా శాఖ వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ ,జిల్లా విద్యా శాఖ అధికారిణి మరి ఇతర బాధ్యులకు అ భి నం ద న లు తెలిపారు . నేటి ఈ వైజ్ఞానిక ప్రదర్శనలే రేపటి మానవ జీ వ నా ని కి అ ధు నా త న సౌకర్యాలకు మార్గాలు అని పేర్కొన్నారు. నేడు ప్రపంచ ఉపయోగిస్తున్న టెక్నాలజీ విద్యార్థుల ప్రయోగాలద్వారా అభివృద్ధి సాధించినదే అని స్పష్టం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి ప్రయోగాలు చేసి ప్రదర్శిస్తున్నారని, ఈ వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ పాటవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థులను. అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎం.ఈ.ఓ.మధురవాణి , ప్రభుత్వ పరీక్షల విభాగం జిల్లా కార్యదర్శి మాధవరావు , జిల్లా విద్యా శాఖ కో ఆర్డినేటర్లు సతీష్ , సైదులు , నాగరాజశేఖర్ , జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి నీరజ. చుంచుపల్లి , జూలూర్పాడ్ , లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ మండల విద్యా శాఖాధికార్యులు బాలాజీ , ఝుంకీలాల్ , కృష్ణయ్య , సత్యనారాయణ మరియు వివిధ పాఠశాలల హెడ్ మాస్టర్లు సంజీవ రావు , ద్రౌపది, వాణి , లక్ష్మి , వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు మీడియా ఇంచార్జ్ రాములు, దస్తగిరి , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.








# ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం చదవాలి

- ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరం న్యూస్ – :

ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం చదవాలని, రాజ్యాంగం తోనే సామాజిక సాధికారత సాధ్యమవుతుందని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుక నిర్వహించారు ఈ కార్యక్రమానికి జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన బహుజనులకు మానవ హక్కులు నిరాకరించబడి జంతువుల కంటే హీనంగా చూడబడుతూ అంటరానితనం అసమానత వేళ్ళూని ఉన్న సమయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మార్పును కోరుతూ ఎన్నో హక్కులను సాధించడం వల్లనే ఈనాడు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే కాకుండా అగ్ర కులాలలోని పేదలకు, మహిళలకు కూడా హక్కులు కల్పించబడ్డాయని, ఉదాహరణకు విద్యా హక్కు,స్వేచ్ఛగా మాట్లాడే హక్కు,ఆస్తి హక్కు,ఓటు హక్కు,మతస్వేచ్ఛ వంటి ఎన్నో హక్కులు పొందుతున్నామని,26 నవంబర్1949 భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఘనమైన రోజు అని ప్రతీ భారతీయ పౌరుడు గర్వంగా నేటి రోజును భారత రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజాస్వామ్యం,భారత రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాజ్యాంగేతర శక్తులు రాజ్యాంగం మీద విమర్శలు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని వారిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ వ్యక్తిపై ఉందని రాజ్యాంగాన్ని మన ప్రాణం కన్నా మిన్నగా కాపాడుకోవాలని,అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో వినయ్, ప్రమోద్,కుంపటి శివ, బిట్టు, నీలా, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర పై విమర్శలు చేయడాన్ని ఖండించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరం న్యూస్ –

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెంలో మున్నూరు కాపు సంఘం పేరుతో హడావిడి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు విమర్శలు చేయడం సరికాదని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. హడావిడి చేసే నాయకుడు ఆయన కాదని, ప్రజా నాయకుడని ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నాను అనే నాయకుడు వద్దిరాజు రవి చంద్ర అని అన్నారు. కుల మతంతో సంబంధం లేకుండా ఎవరు అవసరం ఉంది అన్న తీర్చే నాయకుడని అన్నాడు. స్థానిక కాపు సంఘ పెద్దల ఆహ్వానం మేరకే మున్నూరు కాపు భవనాన్ని సందర్శించారని గుర్తు చేశారు. భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. బీసీలను 42% రిజర్వేషన్ పేరుతో నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉన్న రిజర్వేషన్ ఇచ్చే పరిస్థితులలో కూడా లేని ప్రభుత్వం కాంగ్రెస్ వైపే బీసీ ఉప కులాలు ఉన్నాయని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయ లబ్ధి పొందడం కోసం ఎవరు తహతహలాడుతున్నారో ప్రజలకు అర్థమైందని రెండు సంవత్సరాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచిందని అన్నారు. విమర్శలు చేసే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జిగా, రాజ్యసభ సభ్యుడు జిల్లాలో పర్యటిస్తే ఎందుకంత భయమని సీతాలక్ష్మి ప్రశ్నించారు.

# భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను అందరు తెలుసుకోవాలి

- - జి.యం ఆర్జి-3



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 26 అక్షరం న్యూస్:

భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను అందరు తె లు సు కో వా ల ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా ఉద్యోగులందరూ రాజ్యాంగ ప్రవేశికను చదివారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్26 న ఆమోదించబడిన సందర్భంగా 2015 నుండి ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. 1950, జనవరి 26 నుండి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చారన్నారు. ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు.భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని మనం మరిచిపోలేమన్నారు. వారు దేశంలోని భిన్న నాగరికతలు, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, రవి కుమార్, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు బి.టి.మురళికృష్ణ , ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె. యాదయ్య, ఎస్వోటూజియం బండి సత్య నారాయణ, విభాగాధిపతులు జనార్దన్ రెడ్డి, కె.ఐలయ్య, సునీల్ ప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులు హరించే నాలుగు లేబర్ చట్టాల వెంటనే రద్దు చెయ్యాలని జిఎం కార్యాలయాన్ని ముట్టడించిన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరంన్యూస్ – :
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ జిఎం కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి బుధవారం సాయంత్రం జిఎం కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి కి మెమొరాండం అందజేశారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్ లని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది అని కేంద్ర ఈ పై మండిపడ్డారు. సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రవతేకరణకు వైపు తీసుకెళ్తుంది అని అన్నారు. కార్మికులు ను 12గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను పెంచి పోషిస్తుంది అని మోదీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయి లో విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 29 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని ముక్తకంఠంతో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు.నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయకపోతే నిర్వదిక సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు యాజమాన్యాన్ని హెంచరించారూ ఈ కార్యక్రమం లో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, టి బి జి కే ఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సి ఐ టి యు సెక్రటరీ విజయగిరి శ్రీనివాస్,జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వీరస్వామి,సందబోయిన శ్రీనివాస్, ఏం ఆర్ కే ప్రసాద్,సాయి పవన్, సాంబమూర్తి, కమల్, మధు కృష్ణ,గుమ్మడి వీరయ్య, బుటీక రాజేశ్వర్రావు, విజయగిరి శ్రీనివాస్,చిలుక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, సిహెచ్ సాగర్,మోహన్ రెడ్డి,నటరాజ్,మల్లికార్జున్ రావు,సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్,కొమరయ్య, కాసార్ల సమ్మయ్య, సాంబమూర్తి, బాలు,కొప్పుల కుమార్, సలిగంటి తిరుపతి, సత్యనారాయణ,గడప రాజయ్య వెంకటేశ్వర్లు,తాతిదారులు పాల్గొన్నారు.



# పేద స్టూడెంట్సుకు అండగా గ్రామ స్వరాజ్య సంస్థ.

గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో 200 మంది స్టూడెంట్స్ సైకిల్స్ పంపిణీ చేసిన జడ్జీ మెండు రాజమల్లు .



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరం న్యూస్ – :
పేద స్టూడెంట్స్ అండగా గ్రామ స్వరాజ్య సంస్థ ఉందని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు పేర్కొన్నారు. చుంచుపల్లి మండలంలోని రాంనగర్లోని గ్రామ స్వరాజ్య సంస్థ ఆఫీస్లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో పేద స్టూడెంట్సుకు ఆయన సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. గ్రామ స్వరాజ్య సంస్థ గవర్నమెంట్ స్కూల్సులో చదువుతూ దూరాభారంతో ఇబ్బంది స్టూడెంట్సుకు సైకిల్స్ పంపిణీ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎంతో మంది పేద స్టూడెంట్స్ దూరంలో ఉన్న స్కూల్సుకు సక్కగా వెళ్లలేక మధ్యలోనే మానేస్తుండడం బాధాకరమన్నారు. పట్టుదలతో చదివి స్టూడెంట్స్ ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. గ్రామస్వరాజ్య సంస్థ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించాలన్నారు. సంస్థ సీఈఓ ప్రదీప్ తో పాటు సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలోని చుంచుపల్లి మండలంతో పాటు మారుమూల ఏజెన్సీ గ్రామాల్లోని మొత్తం 200 మంది పేద స్టూడెంట్స్ సైకిల్స్ పంపిణీ చేస్తోందన్నారు. తమ సంస్థ ప్రజలతో కలిసి పనిచేస్తూ ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ డీకొండ దుష్యంత్ కుమార్, పుష్పరాజు, పెండకంట్ల హరికృష్ణ, హరీష్, బాబూరావు, రవి రెగల్లా పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం ఆఫీస్, నందు జాక్ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ జి.ఎం కు మెమోరాండం అందజేసిన కొత్తగూడెం ఏరియా జాక్ నాయకులు!






భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరం న్యూస్ –
29 చట్టాలుగా ఉన్న లేబర్ కోడ్స్ ను 4 కోడ్ లుగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఐఎన్టియుసి, ఏఐటియుసి, సిఐటియు, టీబీజీకేస్, సంఘాలాన్ని కలిసి జాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ నందు ఎస్వో.టు.జి.యం శ్రీ కోటిరెడ్డి కు మెమరాండం ఇచ్చిన ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,సిఐటియు విజయగిరి శ్రీనివాస్, టిబిజికేస్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ,వారితోపాటు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుట్టిక రాజేశ్వరరావు, సెంట్రల్ మెంబర్ వీరస్వామి, నరసింహారావు,గడప రాజయ్య,లు పాల్గొన్నారు, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం రోజున సింగరేణి వ్యాప్తంగా కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ వద్దకు మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో పనిచేయు ఉద్యోగులందరూ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు, అలాగే ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, టీబీజీకేయస్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపు కుమార్ స్వామి,ఎం.డి సత్తార్ పాష, సిహెచ్ సాగర్, ఈ.మోహన్ రెడ్డి, కే నటరాజ్, మల్లికార్జున్ రావు, సెంట్రల్ నాయకులు, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఏం కొమరయ్య, బ్రాంచ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, గుడివాడ సీతారామరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి, వై శంకర్, బాలు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ భరత్, చందులాల్, భాను కమల్, సలిగంటి తిరుపతి, రమేష్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, రాంధాని, కుడిపూడి సత్యనారాయణ, సాంబమూర్తి, కొప్పుల కుమార్, ఖాజా పాష, వై ఈశ్వర్, తెల్లాకుల రమేష్, డి. శ్రీనివాస్, శ్రీనివాస్, రమేష్, కిరణ్, ఏఐటీయూసీ నాయకులు మధు కృష్ణ, కమల్, ప్రసాద్, సాంబమూర్తి, గుమ్మడి వీరయ్య, టీబీజీకేఎస్ నాయకులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఉద్యోగులందరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేశారు.

# సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ప్రతి విద్యార్థి వరకు చేరాలి

కొత్తగూడెం శాసన సభ్యులు... కూనమనేని సాంబశివరావు.






భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరం న్యూస్ –:
53వ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో ప్రదర్శిస్తున్న ఈ ఎక్స్పరిమెంట్స్ అన్ని ప్రతి విద్యార్థి వరకు చేరిన నాడు ఈ ప్రదర్శన సఫలీకృతం ఐనట్టు , అందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. మన జిల్లాలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసుకున్నందుకు జిల్లా కలెక్టర్ గారికి , జిల్లా విద్యా శాఖాదికారికి, ఇతర బాధ్యులకు అభినందనలు . ఈ నెల 25, 26,మరియు 27 తేదీలలో జరుగుతున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులలో వైజ్ఞానిక పరిజ్ఞానం, తాత్విక ఆలోచనలు మరియు సృజనాత్మక పెంపొందించుతా యని అన్నారు. నేటి ఈ సైన్స్ ఫెయిర్ లే రేపటి మానవ జీవనానికి అధునాతన సౌకర్యాలకు మార్గాలు అని పేర్కొన్నారు. నేడు ప్రపంచ ఉపయోగిస్తున్న టెక్నాలజీ విద్యార్థుల ప్రయోగాలద్వారా అభివృద్ధి సాధించినది అని తెలిపారు. సాంబశివ రావు సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించి విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంకా కొత్తగూడెం %వీజూ% మధురవాణి , ప్రభత్వ పరీక్షల విభాగం జిల్లా కార్యదర్శి మాధవరావు , జిల్లా విద్యా శాఖ కో ఆర్డినేటర్లు సతీష్ , సైదులు , నాగరాజశేఖర్ , జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి నీరజ. చుంచుపల్లి , జూలూర్పాడ్ , లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ మండల విద్యా శాఖాధికార్యులు బాలాజీ , ఝుంకీలాల్ , కృష్ణయ్య , సత్యనారాయణ మరియు వివిధ పాఠశాలల హెడ్ మాస్టర్లు సంజీవ రావు , ద్రౌపది, వాణి , లక్ష్మి , వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు మీడియా ఇంచార్జ్ రాములు, దస్తగిరి , జహంగీర్ షరీఫ్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరం న్యూస్ –
జిల్లాలో 0–5 సంవత్సరాలలోపు వయ సు గల పిల్లల ఆధార్ నమోదు చేయిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఒసి కార్యాలయం సమావేశ మందిరంలో విద్య,గ్రామీణాభివృద్ధి, బ్యాంకు, పంచాయతీ, తపాలా,మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయిం చాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవ త్సరాలు దాటిన వారు ఆధార్ బయో మెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు.
ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు.




జిల్లాలో మొత్తం ఆధార్ కార్డుల సంఖ్య 10,57,427 అని మిగిలిన వారిని అందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నెలలో మొదటి వారంలో ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఆధార్ కార్డు లేని పిల్లల వివరాలను నివేదికలు తయారు చేయాలన్నారు అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆధార్ కార్డు లేని పిల్లల వివరాలను సేకరించి నివేదికలు అందించాలని ఆదేశించారు వచ్చే మార్చి నాటికి జిల్లా వ్యాప్తంగా అందరికీ ఆధార్ కార్డ్ తప్పనిసరిగా ఉండాలని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్చి ఒకటవ తేదీ వరకు బయోమెట్రిక్ సవరణల ను ఖచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనంతరం అవసరమైన చోట ఆధార్ క్యాంపులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొంతమందికి రెండు ఆధార్ కార్డులు మంజూరు అయ్యాయని దానివల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని ఆ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, డిప్యూటీ కలెక్టర్ మురళి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈడియం సైదేశ్వర రావు,సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2000 మంది ట్రాక్టర్ లేబర్‌ల ఉపాధిని దెబ్బతీసే వారికి తగిన బుద్ధి చెప్తాం ఇసుక రీచ్ లో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టీపీసీ మేడీపల్లి గోదావరి ప్రాంతంలో ఫ్రీ ఇసుక పాలసీని అమలు చేసి, గోదావరి సమీపంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని 2000 ల మంది ట్రాక్టర్ల లేబర్లకు ఉపాధి కల్పించాలని ఎన్టీపీసీ ట్రాక్టర్ అసోసియోషన్ అధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ,కార్యదర్శి మంథని శివ కోరారు.బుధవారం ఎన్టీపీసీ లో జరిగిన ప్రెస్ మీట్ లో ట్రాక్టర్ అసోసియోషన్ నాయకులు మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ కు విజ్ఞప్తి చేశారు.గతంలో ఫ్రీ ఇసుక పాలసి వల్ల లేబర్లకు ఉపాధి దొరికిందని, ట్రాక్టర్ల పై ఆధారపడే ఐదు రంగాలకు చెందిన కార్మిక కుటుంబాలు ఉపాధి పొందాయని వారు చెప్పారు. సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ ధరకే స్థానికులకు గృహ నిర్మాణాలకు ప్రభుత్వ కార్యాలయాలకు ఇతర అభివృద్ధి పనులకు ఇసుక దొరికే పరిస్థితుల్లో కొందరు టిఆర్ఎస్ నాయకులు విదేశాల నుంచి వచ్చి అనవసరమైన విమర్శలు చేశారని అన్నారు. తమతో ఏమాత్రం సంప్రదించకుండా తమ కష్ట సుఖాలు తెలుసుకోకుండా అవినీతి జరుగుతున్నదని ఆరోపిస్తూ ప్రచారం చేయడం వల్ల తమ ఉపాధికి విగాథం కలిగిందని అన్నారు. దీంతో సరే నాకు గిరాకీ లేక ఆరు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్న సుమారు 45 ట్రాక్టర్లు గిరాకి లేక, రామగుండం లాంటి ప్రాంతాల్లోని ఇసుకరీష్యులకు ఆయా ప్రాంత ట్రాక్టర్ యజమానులు రానివ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని చెప్పారు. తాము ఎవరికీ డబ్బులు ఇవ్వడం లేదని లంచాలు ఇవ్వడం లేదని గతంలో కొందరు ఇతర పార్టీ నాయకులు ఎమ్మెల్యే మీద బురద చల్లారు. లేబర్ కుటుంబాల పొట్ట కోట్టే ప్రయత్నం ఇతర పార్టీ వారు చేయవద్ద అని వేడుకొన్నారు.ఫ్రీ ఇసుక పాలసీ వల్ల వినియోగదారులకు వెయ్యి రూపాయలకు దొరికే ఇసుక మూడు వేలకు చేరిందని దీనివల్ల మధ్యతరగతి వారు ఎంతో ఇబ్బందులు గురయ్యారని అన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకుని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఫ్రీ ఇసుక పాలసీ అమలు చేసి లేబర్ల జీవితంలో వెలుగు నింపాలని కోరారు.. విలేకరుల సమావేశంలో.అసోసియోషన్ సభ్యులు బండారి రాజేందర్,పోతారాజు అంజయ్య,సుధాకర్ రెడ్డి,వేముల వేంకటేష్,ఈదునూరి కుమార్,నేనవత్ లక్ష్మన్,నరసింహ,వలీ,తాజ్,బండారి సతీష్,శ్రీనివాస్ ,శ్రీధర్ తది తరులు ఉన్నారు. కాగా టెంపరరీ టౌన్షిప్ ముందు ట్రాక్టర్లు ర్యాలీ నిర్వహించారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ 4 కోడ్ చట్టాలను రద్దు చేయాలి

- సింగరేణి ఐక్య కార్మిక సంఘ నాయకులు
- జిల్లా కలెక్టర్ కి మెమోరాండం అందజేత



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 26 అక్షరం న్యూస్:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వర్గానికి సంబంధించి 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ గా చేసి కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేకుండా పనిగంటలు పెంచే విధంగా మరియు యాజమాన్యానికి, పెట్టుబడి దారులకు అనుకూలంగా తయారు చేసిన ఈ 4 కోడ్ లను వెంటనే రద్దు చేసి యధావిధిగా గతంలోని 29 చట్టాలను అమలు చేయాలని సింగరేణి ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గును కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి , ఆర్జీ3, ఏపీఏ ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, సిఐటి నాయకులు దొమ్మటి కొమురయ్య, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి,కేశవరావు,శ్రీకాంతరావు వీరగోని సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

## టీమ్ ఇండియా దారుణ ప్రదర్శనకు కారణమేంటీ?

గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 6 టెస్ట్ సిరీస్‌లు ఆడారు. వీటిలో భారత్ మూడు సిరీస్‌లలో ఓడిపోయింది, కేవలం 2 గెలిచింది. ఒక సిరీస్ డ్రాగా ముగిసింది. గత ఏడాది కాలంలో న్యూజిలాండ్, ఇప్పుడు దక్షిణాఫ్రికా భారత్‌ను సొంతగడ్డపైనే టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ చేశాయి. 2023 మధ్య నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్-1 టెస్ట్ జట్టుగా ఉంది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో భారత్ టెస్ట్ క్రికెట్‌లో ప్రపంచ టాప్ టీమ్‌గా ఉండేది. టీమ్ ఇండియా వరుసగా చెత్త ప్రదర్శన చేయడానికి గల 3 కారణాలు ఇక్కడ ఉన్నాయి.గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాటింగ్‌లో ఓ వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీని వల్ల టీమ్ ఇండియాకు ఎనిమిది, తొమ్మిది నంబర్ వరకు బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది, కానీ బౌలింగ్ బలహీనంగా మారింది. గతంలో జట్టులో 6 మంది స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌లు, 5గురు స్పెషలిస్ట్ బౌలర్లు, ఒక ఆల్ రౌండర్‌తో కూడిన కూర్పు ఉండేది, బౌలింగ్ లేదా బ్యాటింగ్ పిచ్‌ల ప్రకారం స్పెషలిస్ట్ ఆటగాళ్ల సంఖ్యను మార్చేవారు. ఇప్పుడు గువహటి టెస్ట్‌ను పరిశీలిస్తే, భారత జట్టులో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి రూపంలో ముగ్గురు ఆల్ రౌండర్లు ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సింగరేణిలో కదం తొక్కుతున్న కార్మిక సంఘాలు






జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ధర్నా లో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు మరియు టిబిజికేఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, ఎం.శ్రీనివాస్, టి.రాజిరెడ్డి, మాదాసు రాంమూర్తి, వడ్డెపల్లి శంకర్ లు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రసంగించారు. ముఖ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఐఎన్టీయుసి నాయకులు సదానందం, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, ఆరెపెల్లి రాజమొగిలి , టిబిజికెఎస్ నాయకులు చెలకలపల్లి శ్రీనివాస్, చల్లా రవిందర్ రెడ్డి లతో పాటు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కేంద్రం అమలు చేసే కొత్త లేబర్ చట్టాలను ఉపసంహరించకపోతే సమ్మె తప్పదు





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మరియు నాలుగు లేబర్ కోడ్లను . వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఎన్ టి పి సి లో గేట్ నెంబర్ 2 వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నల్లబ్యార్జీలు, మరియు ప్లే కార్డ్స్ లతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం . కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల అనుకూల మైనటువంటి చట్టాలను తొలగించి యాజమాన్యాలకు అనుకూలమైనటువంటి చట్టాలను సవరిస్తూ కార్మికుల ప్రస్తుతం ఉన్నటువంటి హక్కులు లేకుండా చేస్తుంది.దీనివలన రాబోయే కాలంలో కార్మికులకు పని భద్రత లేకుండా పోయి ఎనిమిది గంటల పని నుండి 12 గంటల పని చేయాల్సిన పరిస్థితి తో పాటు కనీస వేదనల చట్టం తో పాటు కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి హక్కులు మొత్తం తొలగించబడుతున్నాయని అన్నారు. అప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకొని కార్మికులకు కనీస వేతనం 26,000 జీవో ఇవ్వాలని సమాన పనికి సమాధానం కనీస పెన్షన్ 9000 ఉండాలని కార్మికుల ఉన్నటువంటి హక్కులు యధావిధిగా ఉంచాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సిహెచ్ ఉపేందర్ చిలుక శంకర్ గిట్లలక్ష్మారెడ్డి ఎడపాక లక్ష్మణ్ రాధారపు రాజ మల్లయ్య భూమల చందర్ ఆలేటి శ్రీనివాస్ ఇసంపల్లి రాజేందర్ గుండు రాజయ్య గుండు రాజయ్య యాకూబ్ రామాచారి రాఘవరెడ్డి టీ సత్యనారాయణ ఎండి జమీల్. నరసయ్య తో పాటు వివిధ సంఘాల ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# ఎన్‌టిపిసి రామగుండం తెలంగాణలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్టిపిసి యాజమాన్యం బుధవారం టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ టి పి స రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. చందన్ కుమార్ సమంత హాజరు కాగా జనరల్ మేనేజర్లు ఏ జీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్దర్ పాల్గొన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, టౌన్షిప్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మూల్యాలను పునరుద్ఘాటించారు.ఉదయం 11 గంటలకు ప్రధాన అతిథి ఎన్‌టిపిసి రామగుండం తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ఆహ్వానిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాజ్యాంగ మహర్షి, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (బాబాసాహెబ్) ప్రతిమకు చందన్ కుమార్ సమంత పూలమాల వేశారు. అంబేద్కర్ దేశనిర్మాణంలో చేసిన విశిష్ట సేవలను స్మరించారు.కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా సచదేవ స్కూల్ విద్యార్థులు రాజ్యాంగ హక్కులు, విధులపై రూపొందించిన నాటికను ప్రదర్శించారు. సందేశాత్మకంగా, స్పష్టమైన కథనంతో సాగిన ఈ నాటిక ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.తరువాత జరిగిన సభలో చందన్ కుమార్ సమంత ప్రసంగిస్తూ రాజ్యాంగం దేశానికి మార్గదర్శినిగా నిలుస్తూనే ఉందని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత, వృత్తిపర, సామాజిక జీవితాల్లో రాజ్యాంగ స్ఫూర్తిని పాటించాలని సూచించారు.కార్యక్రమం మంచి దేశభక్తి వాతావరణంలో, రాజ్యాంగ విలువల జ్ఞాపకార్థం నిర్వహణతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అధికారుల సంఘం అధ్యక్షులు మహేందర్ కార్యదర్శి నతీష్, గుర్తింపు యూనియన్ బిఎంఎస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కార్యదర్శి సాగర్ రాజు సత్యనారాయణ రెడ్డి ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ కార్యదర్శి నవనీత్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటీకరణకు అనుకూలమైన సవరించిన లేబర్ కోడ్లను ఉపసంహరించేదాకా పోరాటం ఆగదు బాబర్ సలీం పాషా

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గ సంరక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి అమలులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం జరుగుతున్నదని ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా అన్నారు. బుధవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని ఐ ఎన్ టి యు సి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బి ఎం ఎస్ తప్ప అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్మిక చట్టాల వల్ల కార్మిక వర్గం పూర్తిగా ఇబ్బందులకు గురవుతుందని, ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా ఈ చట్టాలు తీసుకువచ్చిన ఈ చట్టాలు రద్దు చేసే వరకు పోరాటం ఆగదని అన్నారు. 11 సంవత్సరాలుగా యూనియన్లు కలిసి సమ్మెలు చేసిన ఏనాడు కూడా కేంద్ర ప్రభుత్వం పిలిచి చర్చలకు పిలువ లేదని కార్మిక వర్గం ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి కార్మిక వర్గం అంటే చిన్నచూపు ఉందని కార్మికులతో ఏమీ




కాదని ధీమా వ్యక్తం చేస్తున్నారని ఈ నిర్లక్ష్యానికి తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన అన్నారు. త్వరలోనే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె కూడా చేసే అవకాశం ఉంటుందని, అన్ని రకాల పరిశ్రమలు ఎక్కడికక్కడ సమ్మెతో స్తంభించిపోతాయని అన్నారు. కార్మిక వర్గంతో పెట్టుకున్న అనేక ప్రభుత్వాలు కూలిపోయాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా యూనియన్ నాయకులను చర్చలకు పిలిచి ఇరు వర్గాలకు అనుకూలమైన చట్టాలు తీసుకురావాలని ఆయన కోరారు. బి ఎం ఎస్ ఆర్ ఎస్ ఎస్ కు అనుబంద సంస్థ అని కల్లబొల్లి మాటలు కార్మికులు నమ్మకూడదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు భూముల చందర్ కార్యదర్శి రాచకొండ కోటేశ్వరరావు, శంకర్ సత్యనారాయణ విజయ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను అవమానిస్తున్న అధికారులకు తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తున్నాయి సీనియర్ నేత బాబర్ హెచ్చరిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకి పెద్దపల్లి జిల్లాలో అధికారుల వల్ల జరుగుతున్న అనేక అవమానాలు, ప్రోటోకాల్ ఉపసంహరణ విషయంలో కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఐఎన్టియుసి జాతీయ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబర్ సలీం పాషా హెచ్చరించారు. బుధవారం ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఏ ఎంపీ కి జరగని విధంగా ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా ముఖ్యమైన సమావేశాలకు ఆహ్వానించకుండా ఆహ్వాన పత్రికల్లో పేరు ముద్రించకుండా పక్షపాత ధోరణి వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గం ల గతంలో కాక వెంకటస్వామి ఎంపీగా కేంద్రమంత్రిగా ఇక్కడి ప్రజల గుండెల్లో ఉన్నారని, ఇంటింటికోక కాక వారసులు ఉన్నారని వాళ్ళంతా ఏకమై ఉద్యమించే రోజు వస్తున్నదని అన్నారు. లక్షలాది ప్రజల ఓట్లతో గెలిచిన పార్లమెంట్ సభ్యుడు కి ప్రోటోకాల్ సమస్య రావడం ఇదివరకు ఎన్నడూ చూడలేదని, అదిగాక అధికార పార్టీలో ఉన్నప్పటికీ ఇలా జరగడం శోచనీయమని అన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఆర్డీవో ఎంఆర్ఓ పోలీస్ కమిషనర్ తదితరులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నామని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే రాజకీయ సంక్షేమం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో డాక్టర్ వివేక్ వెంకటస్వామి చేసిన కృషి వల్ల జూబ్లీహిల్స్ లో ఘనవిజయం సాధించామని గుర్తు చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కూడా అన్ని సర్పంచ్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుస్తారని ఆయన చెప్పారు. కొందరు పెత్తందారీ పోకడలతో ఐకమత్యాన్ని దెబ్బతీస్తూ రాజకీయ కక్షతో వ్యవహరించడం వల్ల కూడా ప్రోటోకాల్ సమస్య వస్తున్నదని అన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం ఉండదని, స్నేహస్తం అందించి కలుపుకోవాలని సూచించారు. విభేదాలు పక్కన పెట్టి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయి రాహుల్ గాంధీ ఖర్గేకు ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీసుకుపోవడానికి ప్రజా ప్రతినిధులందరూ సహకరించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆరేపల్లి రాజేశ్వర్ వేముల కృష్ణయ్య భూమల చందర్ రాచకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీక్ కళ్ళు సజీవం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 26 అక్షరం న్యూస్‌బీ

కన్న వేన ప్రతీక్ కుమారస్వామి పెద్దపల్లి గారు పెద్దపల్లిలోని సెంటెన్స్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి పాఠశాల ఆవరణలో ఆటల సమయంలో ప్రమాదవశాత్తు క్రింద పడడం జరిగింది. ఆ తర్వాత పెద్దపెల్లి ఆసుపత్రి మరియు కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా అతడు మరణించడం జరిగింది. ప్రతీక్ తండ్రిగారైన కుమారస్వామి గారు లైన్స్ క్లబ్ పెద్దపెల్లి ఎలైట్ ఆధ్వర్యంలో తన కుమారుడు మరణించిన అతని కళ్ళు సజీవంగా ఉండాలని అతని రెండు కళ్ళను ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేల్పూర్ సంపత్ రావు గారు మాట్లాడుతూ ప్రతీక్ మరణానికి సంతాపం తెలియజేస్తూ అతని ఆత్మకు శాంతి చేకూరాలని మరియు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్న వేడుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో వేల్పూరి సంపత్ రావు గారు, మాధవి గారు, ఎల్వి ప్రసాద్ సిబ్బంది గాజుల సతీష్, సయ్యద్ అతిఫ్ గారు ,సతీష్ గారు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## టీఆర్ఎస్ ( బీఆర్ఎస్) నాయకుల పరామర్శ



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-26(అక్షరం న్యూస్) ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ నాయకులుఎల్లారెడ్డిపేటలో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ను పరామర్శించారు. ఇటీవల యశోద హాస్పెటల్ హైద్రాబాద్ లో భుజము నొప్పికి సంబందించిన శాస్త్ర చికిత్స అయి వారి స్వగృహం కు ఆగయ్య రావడం తో బుధవారం ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ నాయకులు పరామర్శించారు.ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం లచ్చన్న, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, మొట్టపూర్ గ్రామ యూత్ అధ్యక్షులు భూక్య మధునాయక్ లు. తదితరులు ఉన్నారు.

## బీసీల ప్రయోజనాలను బలి చేయొద్దు

•బీసీ జేపసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

•ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మల దహనం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 26 అక్షరం న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీసీల ప్రయోజనాలను విస్మరించొద్దని, తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట బీసీ నాయకులతో కలిసి దాసరి ఉష జీవో 46 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, నేడు మోసం చేసిందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గతంలో అన్ని పార్టీలు మద్దతు తెలిపినప్పటికీ, రేవంత్ సర్కార్ బీసీల ఆశలను తుంచి వేస్తూ జీవో 9ని రద్దు చేసి, దానికి బదులుగా జీవో 46ను తీసుకువచ్చిందని, ఇది బీసీల ప్రయోజనాలను బలి చేస్తోందని ఆమె ధ్వజమెత్తారు. 42 శాతం రిజర్వేషన్ల ప్రధాన డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, షాపుల బంద్ చేపట్టినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, అందువల్ల ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నామని దాసరి ఉష స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా బీసీల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు తమ మొండితనాన్ని వీడి, తక్షణమే రద్దు చేసిన జీవో 9ని మళ్లీ అమలు చేయాలని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్,వైస్ చైర్మన్ కొండి సతీష్,జిల్లా మరియు మండల కన్వీనర్లు సలేంద్ర కొమ్రయ్య,బి.భూమేష్,ఆసారి రాజయ్య యాదవ్,కన్న రమేష్ గౌడ్,తోట రాజ్‌కుమార్,నోముri శ్రీధర్,బి.భూమయ్య, కొండయ్య,అలువాల రాజేందర్, కలవేన రాజేందర్,డి.అశోక్, జి.రమేష్ తోపాటు తదితరులు

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 26/అక్షరం న్యూస్ –

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఐ డి ఓ సి సమావేశ మందిరం నుండి బుధవారం డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు.

బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డిప్యూటీ కలెక్టర్ మురళి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిపిఓ సుధీర్,అనూష, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్రా శాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

## సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహనా పరీక్ష



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి పరిధిలోని శాలపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు "భారత రాజ్యాంగ అవగాహనా పరీక్ష" నిర్వహించగా విద్యార్థులందరూ చురుకుగా స్పందించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ రాజ్యాంగ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ,"భారత రాజ్యాంగం మన దేశ ప్రజలకు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలను హామీ ఇస్తుంది. బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ నిర్మించిన ఈ మహనీయ గ్రంథాన్ని చిన్నారులు అర్థం చేసుకోవడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు.పరీక్షలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సమతా ఫౌండేషన్ తరఫున ఎగ్జామ్ పాడ్స్, నోట్‌బుక్స్, పెన్సిల్స్ బహుమతులుగా అందజేయడం జరిగింది. అదనంగా విద్యార్థులకు రిఫ్రెష్‌మెంట్ కోసం బిస్కెట్లు పంపిణీ చేశారు. సమతా ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రాజ్యాంగ పట్ల అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిందని పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాలేపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రమీల, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఈదునూరి రవి, సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, గన్న మహేష్, పాఠశాల సిబ్బంది రాజేశ్వరి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

# కంచనపల్లిలో చోరీ : రూ.1.50 లక్షల నగదు, రెండున్నర తులాల బంగారం చోరీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), నవంబరు 26:

ఇంట్లో బీరువాలో దాచిపెట్టిన రూ.1.50 లక్షల నగదుతో పాటు రెండున్నర త లాల బంగారం (25 గ్రాములు), 30 తులాల వెండి (300 గ్రాములు) చోరీకి గురైన సంఘటన మండలంలోని కంచనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దురుసోజు సందీప్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. ప్రస్తుతం తన కుటుంబం నివాసముంటున్న ఇల్లు మట్టి గోడలతో నిర్మించినందున శిథిలావస్థకు చేరుకోగా. కొత్త ఇంటి నిర్మాణం కోసం పొదుపు చేసిన రూ.1.50 లక్షల నగదుతో పాటు రెండున్నర తులాల బంగారం, 30 తులాల వెం డిని తన ఇంట్లో ఉన్న బీరువాలో దాచిపెట్టాడు, మట్టితో కట్టిన ఇల్లు కూలిపోతుందన్న భయంతో తన ఇంటి పక్కన ఉన్న మె గలయ్య ఇంట్లో రాత్రి పూట తన కుటుంబ సభ్యులతో పడుకుంటున్నాడు. ఇదే అదనుగా భావించిన





కొందరు గుర్తు తెలియని దుండగులు ఇంట్లోని బీరువాను పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం ఇంటికి వెళ్లి చూసే సరికి బీరువా పగుల గొట్టి ఉండడంతో పాటు బీరువాలోని బట్టలన్ని చిందరబందరగా పడి ఉన్నాయి. దీంతో భయాందోళనకు గురైన బాధితులు బీరువాను పరిశీలించగా, బీరువాలోని నగదుతో పాటు బంగారం, వెండి చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన ఇంటి పరిసరాలను సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ సందర్శించి పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నిక ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ హెడ్ బాయ్, స్కూల్ హెడ్ గర్ల్ ఎన్నిక కొరకు పోలింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించారుఈ పోలింగ్ లో 157 మంది అబ్బాయిలు.. 179 మంది అమ్మాయిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు పాఠశాల

స్కూల్ హెడ్ బాయ్ గా పల్లె అశ్విత్ తొమ్మిదో తరగతి తన సమీప ప్రత్యర్థి మందటి హర్షవర్ధన్ పై 22 ఓట్ల మెజారిటీతో గెలిచి స్కూల్ హెడ్ బాయి గా ఎన్నికైంది పర్స



లోహిత తన సమీప అభ్యర్థి పుల్లూరి రచనపై 47 ఓట్ల మెజార్టీతో గెలిచి హెడ్ గర్ల్ గా ఎన్నికయింది .ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం నిమ్మ రాజి రెడ్డి పర్యవేక్షణలో మాక్ పోలింగ్ జరిగింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కొనసాగించారుఈ కార్యక్రమంలో 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పోలింగ్ ఆఫీసర్లుగా పోలింగ్ ఏజెంట్లుగా విధులు నిర్వర్తించారు.మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవులకు విద్యార్థులు నామినేషన్ వేయగా, కొందరి నామినేషన్లను తిరస్కరించారు. కొందరు విత్ డ్రా చేసుకున్నారు. పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు.పాఠశాల విద్యార్థులంతా ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మరాజిరెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పద్మ శంకరయ్య, గోవర్ధన్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి





## ఎంపీడీఓ లచ్చాలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -26(అక్షరం న్యూస్ )

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని ముస్తాబాద్ మండల ఎంపీడీఓ లచ్చాలు అన్నారు. బుధవారంమండల అభివృద్ధి కార్యాలయం లో, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికల నిర్వహణపై గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారుసర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోటిఫికేషన్ వెలుడినందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు.ఎ ఎన్నికల నోటిఫికేషన్ కు సంబంధించిన వివరాలను తెలయజేశారు. గ్రామాలలో సర్పంచ్, వార్డు మెంబర్ గా పోటీ చేసే అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ చేసేటప్పుడు ఇవ్వవలసిన పత్రాలు, ఖర్చుల వివరాలు గురించి వివరించారు.ముస్తాబాద్ మండలం మూడవ దశలో పోలింగ్ ఉన్నందున 3 వ డిసెంబర్ తేదీ నుండి నామినేషన్ లను తీసుకోనున్నారు. ఈ ఎన్నికలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా జరగడానికి అన్ని పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు.వీటిపై ఎటువంటి సందేహాలున్న నివృత్తి జేయడానికి అందుబాటులో ఉంటామని, ఎన్నికలు ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో లచ్చాలు, ఎంపీవో వాజీద్,వివిధ పార్టీలకు సంబంధించిన బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, గిస బిక్షపతి, సుద్దాల దేవయ్య,స్వామి తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ బుధవారం హైదరాబాద్ తెలంగాణ శాసనసభలో నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుండి విజయం సాధించిన వి. నవీన్ యాదవ్ ని సభ్యునిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని నవీన్ ను అభినందించారు. అనంతరం నవీన్ తండ్రి. చిన్న శ్రీశైలం యాదవ్ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కలిశారు. తరువాత నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు పూలమాలలు సమర్పించి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , అజారుద్దీన్ , పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.


## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 26/అక్షరం న్యూస్ :

–కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి యాకాంతం గౌడ్ మాట్లాడుతూ, “భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు ఇది ప్రతి భారత పౌరుడికి మార్గదర్శకమైన మహాగ్రంథం. మన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను తెలుపుతుందన్నారు. ప్రపంచంలోనే అత్యంత సమగ్ర రాజ్యాంగం మనదే. డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే దేశం సమగ్రతగా ముందుకు సాగగలిగింది” అని విద్యార్థులకు వివరించారు. అలాగే “దేశ భవితవ్యాన్ని తీర్చిదిద్దేది విద్యార్థులే. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక కర్తవ్యాలను మనం చిన్నప్పటి నుంచే ఆచరణలో పెట్టాలి. సమాజ సేవ, శాంతి, సామరస్యాలు, భిన్నత్వంలో ఏకత్వం వంటి విలువలను మీరు అర్థం చేసుకుని పాటిస్తేనే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది” అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీరవెల్లి వారి వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన దామరకొండ - సమ్మి గౌడ్ చిలువేరు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 26/అక్షరం న్యూస్ :

–కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ బీరవెల్లి ఉమా–భరత్ కుమార్ రెడ్డి ల కుమార్తె భార్గవ రెడ్డి వివాహం వరుడు హృదయ్ కుమార్ రెడ్డి తో హనుమకొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ రాంపూర్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,దామర కొండ ప్రవీణ్,ఎర్రంశెట్టి అశోక్ లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

## రామగుండం నగరపాలక సంస్థలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది , విద్యార్థినులు రాజ్యాంగ ప్రవేశిక చదివారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీ హరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 26/అక్షరం న్యూస్ :–ఇంటికన్నె గ్రామంలో బన్న వెంకటలక్ష్మి మరణం కారణంగా వారి యొక్క కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీ ల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్ చెప్పడం జరిగింది. ఎలాంటి కార్యక్రమాలు అయినా ముందుండి సొంత కుటుంబం అనుకొని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఎండీ షరీఫ్,సహాయక కార్యదర్శి గంధసిరి మల్లేష్ , కోతి సాయిరాం,మిట్టగడుపుల జీవన్,చిర్రసాయి పాల్గొనడం జరిగింది.



# పల్లెపోరు షురూ మొదలైన ప్రచారం





### ● కూడగట్టుకుంటున్న మద్దతు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్–26(అక్షరం న్యూస్)


ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో ఆశావాహులు రంగంలోకి దిగారు. సమరానికి సన్నాహాలు ప్రారంభించారు. ప్రధానంగా గ్రామాల్లోని యువత ఎన్నికల బరిలోకి దిగాలని ఉవ్విళ్లూరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆశావహులు అప్పుడే ప్రచారం ప్రారంభించారు. తమ సన్నిహితులు, నమ్మకస్తులను కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. తనకే మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.. ఏ సమస్య వచ్చినా అక్కడ వాలిపోయి హడావుడి చేస్తున్నారు. ఇక, ఎన్నికల షెడ్యూల్ రావడంతో పల్లెల్లో కోలాహలం పెరిగింది


### సర్పంచ్ సబ్..

సర్పంచ్ సాబ్ నమస్తే.. ఊకో అన్న ఇంకా గెలవనే లేదు అప్పుడే అలా పిలవకు. అదేంటన్న అలా అంటావ్ నువ్వు కాక ఇంకెవరు గెలుస్తారు. జస్ట్ మెజార్టీ ఎంత వస్తుందో చూసుకో.. మనోళ్ల ఓట్లని నీకే కుంపగుత్తగా పడిపోతాయ్. నువ్వే.. మా సర్పంచ్‌వి. అంతే అంటావా.. అంతే మరి. సర్లే కానీ మరి మనోళ్లను కాస్త చూసుకో అన్న సాయంత్రం కలుస్తాం. ఓకే ఓకే. ప్రస్తుతం గ్రామాల్లో వినిపిస్తున్న మాటలు, కనిపిస్తున్న పరిస్థితి ఇదే. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ అధికారికంగా మంగళవారం వచ్చింది కానీ.. గ్రామాల్లో కొన్ని రోజులుగా సర్పంచ్ కావాలని కలలు కంటున్నవారు గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలోనే ఉన్నారు. ఎవరైతే సర్పంచ్ కావాలి ఉత్సాహంగా ఉన్నారో వారి నుంచి అందిడకాడికి లాగేందుకు పొలిటికల్ లీడర్ల చెంచాలు, గ్రామల్లో పెద్ద మనుషుల్లా ఉండే కొందరు రెడీ అయిపోయారు

### నేనే, నేను నిలబడతా..

కొన్ని పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు ఎవరనే విషయంపై ఇప్పటికే క్లారిటీ వచ్చేసినా.. మరికొన్ని చోట్ల ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. తమకు కావాలంటే తమ కావాలంటే మండల, జిల్లా స్థాయిలో బాడా లీడర్ల వద్ద పైరవీలు చేస్తున్నారు. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీలతో సంబంధం లేకుండా జరుగుతున్నాయి అనేది కేవలం కాగితాలపైనే ఉంటుంది. వాస్తవానికి పార్టీల మధ్య పోరుగానే ఎన్నికలు జరుగుతాయి. అనధికారికంగా అభ్యర్థులను ఆయా పార్టీల పెద్ద పెద్ద నాయకులే డిసైడ్ చేస్తున్నారు. ఏ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీ నాయకులు నిర్ణయించిన అభ్యర్థికే సపోర్ట్‌గా ఉంటారు.






# జన విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం



### ● జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన పరిషత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మాతంగి కాంప్లెక్స్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోచం వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

భారత రాజ్యాంగ ప్రవేశిక పోస్టర్లను దాసరి రామస్వామి, అందుగుల రాజేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవ వెంకటేశం, ముక్కా సుదర్శన్, కత్తెరమల్ల రమేష్, నంది నరేష్, కడమండ శ్రీహరి, మాలెం మధు, బొమ్మక వెంకటేశ్వర్లు, జూపాక పోచం తదితరులు రాజ్యాంగ విలువలపై ప్రసంగించారు.

మహిళల హక్కులు, విధులపై ప్రత్యేక బుక్‌లెట్ ప్రచురించాలని, పాఠశాల స్థాయిలో రాజ్యాంగ అంశాలను సిలబస్‌లో చేర్చాలని తీర్మానం ఆమోదించారు.

ఎరుకల లక్ష్మణరావు భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు ప్రతి పౌరుడు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. నంది నరేష్ పాల్గొన్న సభ్యులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. మాలెం మధు వందనంతో సమావేశం ముగిసింది.

కార్యక్రమంలో నూకల మొండి, పిట్టల వెంకటి, అందుగుల లింగయ్య, నంది నాగేశ్వరరావు, మల్లేపల్లి నాగేష్, నల్లి శంకర్, సుమిత్, దాసరి వెంకటేశ్వర్లు, పొనగంటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కు నాయకులు పూలమాలలు వేశారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609